## గవర్నర్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు

బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ పై లైంగిక వేధింపులు ఆరోపణలు వెల్లువెత్తాయి. బోస్ తనను వేధింపులకు గురి చేశారంటూ ఓ మహిళ సంచలన ఆరోపణ చేశారు. కోల్‌కతా రాజ్‌భవన్‌లో తాత్కాలిక సిబ్బందిగా పని చేస్తున్న మహిళ స్థానికంగా ఉన్న హరే స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉద్యోగం విషయమై గవర్నర్ బోస్ ఆ మహిళను రెండు సార్లు పిలిచినట్లు, ఆ సందర్భాల్లో వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలపై గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ స్పందించారు. సత్యం గెలుస్తుందని .. కల్పిత కథనాలను చూసి తాను ఎప్పుడూ భయపడనని చెప్పారు. ఇలా తనను కించపరచడం ద్వారా ఎన్నికల్లో ప్రయోజనం పొందాలని ఎవరైనా కోరుకుంటే, గాడ్ బ్లెస్ దెమ్. కానీ, బెంగాల్‌లో అవినీతి, హింసకు వ్యతిరేకంగా తన పోరాటాన్ని ఆపలేరని బోస్ పేర్కొన్నారు. మరోవైపు గవర్నర్‌పై వస్తున్న ఆరోపణలపై టీఎంసీ నాయకురాలు శశి పంజా స్పందిస్తూ.. తాము దిగ్భ్రాంతికి గురయ్యామని.. సందేశ్‌ఖాలీకి వెళ్లి మహిళల హక్కుల గురించి మాట్లాడిన ఆయన, ఇప్పుడు


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :68 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 04-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## ప్రియాంక పోటీకి వెనుకంజ వేసింది ఇందుకేనా?



న్యూఢిల్లీ,ఎట్టకేలకు నామినేషన్లు వేయడానికి ఇంకా ఒక్కరోజే మిగిలి ఉన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటలయిన ఆమె, రాయబరేలిల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు ఖరారయ్యారు. రాయబరేలి నుంచి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, అమేథి నుంచి కేఎల్ శర్మలను ఆ పార్టీ అధిష్టానం అభ్యర్థులుగా ప్రకటించారు. దీనితో ఉత్కంఠ వీడింది.రాయబరేలిలో 2004 నుంచి 2019 వరకు వరుసగా ఐదుసార్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఈసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్నారు. ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. దీనితో రాయబరేలి నుంచి రాహుల్ గాంధీ సోదరి, సోనియా కుమార్తె ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని వార్తలు వచ్చాయి.నామినేషన్లకు ఒక్క రోజే మిగిలి ఉన్నా చివరి వరకు కాంగ్రెస్ కంచుకోటలయిన అమేథి, రాయబరేలి స్థానాలకు అభ్యర్థులకు ప్రకటన ఉత్కంఠ తారాస్థాయిని అందుకుంది. ఈ ఉత్కంఠకు తెరదించుతూ రాయబరేలి నుంచి రాహుల్ గాంధీ బరిలోకి దిగుతున్నారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆయనను అభ్యర్థిగా ప్రకటించారు.కాగా ప్రియాంక గాంధీ రాయబరేలి నుంచి పోటీ చేయకపోవడానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తదితర బీజేపీ నేతలు కాంగ్రెస్ ను వారసత్వ పార్టీ అని తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఇప్పటికే సోనియా కుటుంబం నుంచి ఆమెతోపాటు ఆమె కుమారుడు రాహుల్ గాంధీ ఎంపీలుగా ఉన్నారు. సోనియాగాంధీ 1998 నుంచి రాహుల్ గాంధీ 2004 నుంచి ఎంపీలుగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఎంపీలుగా కొనసాగుతున్న నేపథ్యంలో ఇప్పుడు ప్రియాంక గాంధీ కూడా పోటీ చేస్తే బీజేపీ విమర్శలకు బలం చేకూర్చినట్టవుతుందని భావించే ప్రియాంక పోటీకి విముఖత చూపుతుందని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే అమేథి, రాయబరేలిల్లో ఎక్కడో చోట నుంచి పోటీ చేయాలన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రతిపాదనను ప్రియాంక గాంధీ తోసిపుచ్చారని చెప్పారు. బీజేపీ వారసత్వ రాజకీయాల విమర్శలకు భయపడే ప్రియాంక పోటీకి విముఖత చూపినట్లు కనిపిస్తున్నాయి.మరోవైపు బీజేపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. ఓటమి భయంతోనే ప్రియాంక గాంధీ పోటీ చేయడం లేదని విమర్శిస్తోంది. అలాగే అమేథిలో ఓటమి వెంటాడటం వల్లే రాహుల్ గాంధీ అక్కడి నుంచి పారిపోయి రాయబరేలి నుంచి పోటీ పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## గుంపు మేస్త్రీకి మాటలెక్కువ.. చేతలు తక్కువ



సిద్దిపేట: ఇవి తెలంగాణ భవిష్యత్, తలరాతను మార్చే ఎన్నికలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు (హరీష్ రావు) అన్నారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వారు కుట్ర ఉన్నట్లు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటే అమలుచేసి ఐదు చేశామని అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట అక్కంపేటలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ఎన్నికల ప్రచారం జిల్లా జిల్లా. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్లు అయింది. చెక్‌బౌన్స్ అయితే శిక్ష పడుతుంది.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. అందుకు కాంగ్రెస్‌కు శిక్ష పడాలని చెప్పారు.‘సీఎం రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి. మంచినీళ్లు వస్తలేవు, పింఛన్లు వస్తలేవు. కేసీఆర్ తెచ్చినవన్నీ తీస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమ, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఆయన అభివృద్ధి సాధకుడు. గత ఐదేండ్లలో కరీంనగర్‌కు బండి సంజయ్ ఏం చేశాడు?, బీజేపీ పదేండ్ల పాలనలో ఉప్పు, పప్పు ధరలు పెరిగాయి.తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష. సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ పాలనలో అమలయ్యాయి. కాంగ్రెస్ అడ్డుకున్నా పట్టుబట్టి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశాం. హస్తం పార్టీ వచ్చాక అంతా రివర్స్ అయింది. కరెంటు మీటర్లు కాలిపోతున్నయ్, రిపేరుకు రూ.10 వేలు ఖర్చవుతోంది. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చుండు. రేవంత్ చేసిందేమీ లేదు. గుంపు మేస్త్రీకి మాటలెక్కువ.. చేతలు తక్కువ. గుంపు మేస్త్రీ గూబ పలగాలంటే కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలి.’ అని హరీశ్ రావు అన్నారు.

## ఓటమి భయంతోనే రాయ్‌బరేలికి...

కోల్‌కతా : లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి ఫలితాలు వస్తాయనేది స్పష్టమైందని, దీనికి ఓపీనియన్ పోల్స్ అవసరం లేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తారనే ప్రకటన వెలువడిన అనంతరం ఆయన స్పందిస్తూ రాహుల్ వయనాడ్‌తో పాటు మరో స్థానం నుంచి పోటీ చేస్తారని తాను గతంలో చెప్పానని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్–దుర్గాపూర్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ రాహుల్ వయనాడ్‌లో ఓటమి పాలవుతారని తాను చెప్పానని, అందుకే రెండో స్థానం కోసం వెతుకులాట చేపట్టి రాయ్‌బరేలి నుంచి బరిలో నిలిచారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకుంటోందని, దళితులు, ఓబీసీ కోటాలను కత్తిరించి వాటిని జిహాది ఓటు బ్యాంక్‌కు పంచాలని కుయుక్తులు పన్నుతోందని మోదీ దుయ్యబట్టారు.

విపక్షాలు దేశాన్ని అభివృద్ధి చేయాలని కోరుకోవని, ఓట్ల కోసం సమాజాన్ని విచ్ఛిన్నం చేయడమే వాటికి తెలిసిన మార్గమని ఆరోపించారు. కాంగ్రెస్‌కు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వబోమని రాతపూర్వకంగా ఇవ్వాలని సవాల్ విసిరారు. దేశానికి హామీ ఇవ్వండి.. రాతపూర్వకంగా హామీ ఇవ్వండి. ఎందుకంటే వారిని మనం నమ్మలేం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వబోమని ప్రకటించాలని సవాల్ విసిరారు. ఎస్సీ,ఎస్టీ, ఓబిసి, జనరల్ కేటగిరీ రిజర్వేషన్‌లను ఎప్పటికీ తాకబోమని ప్రకటించాలని డిమాండ్ చేశారు మోదీ.కాంగ్రెస్, ఇండియా కూటమి అబద్ధాలతో మరోసారి రంగంలోకి




దిగాయనీ, రాజ్యాంగాన్ని రద్దు చేస్తామనీ, రిజర్వేషన్లు తీసేస్తామని అబద్ధ ప్రచారం చేస్తుందని ప్రధాని మండిపడ్డారు. 60 ఏళ్లుగా దేశాన్ని పాలించిన పార్టీ ప్రజలకు చేరువ కావడానికి అసత్య ప్రచారం చేస్తుందనీ, అబద్దాల ప్రేమ దుకాణం ఫేక్ ఫ్యాక్టరీ ప్రారంభించిందన్నారు. 400 సీట్ల గురించి మాట్లాడుతున్నవారు తమకు పార్లమెంట్‌లో ఇప్పటికే 360 స్థానాలు ఉన్నాయన్న విషయం మరువరాదనీ గుర్తు చేశారు. బీజేడీ, వైసీపీ వంటి పార్టీలు తమ కూటమిలో లేకున్నా తమకు మద్దతు ఇస్తాయని అన్నారు. వీటన్నింటిని కలుపుకుంటే.. తమకు పార్లమెంట్‌లో 400 స్థానాల బలమున్నా తాము రిజర్వేషన్లను తొలగించే పాపానికి పాల్పడలేదని గుర్తుచేశారు.

## కాంగ్రెస్ కంచుకోటలో ‘శర్మ’లు..



న్యూఢిల్లీ,కాంగ్రెస్ (కాంగ్రెస్) కంచుకోటలు అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథి, రాయ్‌బరేలి స్థానాల నుంచి పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఆ రెండు లోక్‌సభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ తాజాగా అభ్యర్థులను ప్రకటించింది. ఎవరూ ఊహించని విధంగా.. ఆ పార్టీ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీని రాయ్‌బరేలీ స్థానం నుంచి హస్తం పార్టీ బరిలోకి దింపింది. ఇక కాంగ్రెస్‌కు కంచుకోటగా భావించే అమేథి నియోజకవర్గం నుంచి గాంధీ కుటుంబ విధేయుడు కిశోరీ లాల్ శర్మను (కిశోరి లాల్ శర్మ) రంగంలోకి దించింది.అమేథి లోక్‌సభ స్థానం గాంధీ కుటుంబానికి కంచుకోట అన్న విషయం తెలిసిందే. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ స్థానానికి గాంధీ కుటుంబ సభ్యులే ప్రాతినిథ్యం వహిస్తూ వస్తున్నారు. తాజాగా 26 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత అక్కడ గాంధీయేతరులకు (నాన్ గాంధీ) హస్తం పార్టీ అవకాశం కల్పించడం ఇప్పుడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. 1980లో తొలిసారిగా అమేథి గాంధీ కుటుంబం గెలుచుకుంది. సంజయ్ గాంధీ ఈ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆ తర్వాత 1981లో ఆయన మరణించారు. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో సంజయ్ గాంధీ సోదరుడు రాజీవ్ గాంధీ పోటీ చేసి గెలుపొందారు. ఇక అప్పటి నుంచి 1991 వరకూ ఆ స్థానంలో రాజీవ్ గాంధీ కొనసాగారు. 1991లో ఆయన మరణించిన తర్వాత అమేథి స్థానానికి జరిగిన ఉప ఎన్నికకు హస్తం పార్టీ సతీష్ శర్మను బరిలోకి దింపింది. ఆ తర్వాత 1996లో జరిగిన ఎన్నికల్లోనూ సతీశ్ శర్మ కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందారు. అయితే, 1998లో కాంగ్రెస్‌కి ఓటు శాతం తగ్గింది. ఆ ఎన్నికల్లో అక్కడ బీజేపీ విజయం సాధించింది. ఆ తర్వాత 1999లో సోనియా గాంధీ అమేథి నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ ఎన్నికల్లో అమేథి మళ్లీ కాంగ్రెస్ సొంతం చేసుకుంది.ఇక ఆ తర్వాత 2004లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని అమేథి నుంచి తొలిసారి బరిలోకి దింపింది. ఇక అప్పటి నుంచి 2009, 2014 వరకూ రాహుల్ ఆ గెలుచుకున్నారు. అయితే, 2019లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో రాహుల్ అమేథితోపాటు కేరళలోని వాయనాడ్ నుంచీ కూడా పోటీ చేసి గెలుపొందారు. అప్పటి నుంచి ఆయన ఎంపీగా కొనసాగుతున్నారు.ఇక ఈ ఎన్నికల్లో కూడా అమేథి నుంచి గాంధీ కుటుంబమే బరిలోకి దిగుతుందని అంతా భావించారు. అదే సమయంలో ప్రియాంక గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేర్లు కూడా వినిపించాయి. అమేథి నుంచి రాహుల్ లేదా ప్రియాంక, రాబర్ట్ వాద్రా ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ, అనూహ్యంగా చివరి నిమిషంలో కిశోరీ లాల్ శర్మను (కిషోరి లాల్ శర్మ) హస్తం పార్టీ రంగంలోకి దించింది. రాహుల్‌ను రాయ్‌బరేలి స్థానానికి పంపింది.మరోవైపు రాహుల్ గాంధీ ప్రస్తుతం పోటీ చేస్తున్న రాయ్‌బరేలి కూడా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. సోనియాగాంధీ 2004 నుంచి 2024 వరకు ఈ స్థానానికి ప్రముఖుడు. ఆమె ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల నంచి తప్పుకుని రాజ్యసభకు వెళ్లారు. దీనితో ఇప్పుడు రాహుల్‌కు కేటాయించారు.

## మరోసారి ఐసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు..

హైదరాబాద్ : తెలంగాణలో మరోసారి ఐసెట్ దరఖాస్తులకు గడువు పొడిగించారు. మార్చి 5వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ముగిసింది. అయితే ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం (2024–2025)లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువును మే 7వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు టీఎస్ఐసెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ ఎస్.నర్సింహాచారి తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా మంగళవారం వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఐసెట్ కన్వీనర్ ఓ ప్రకటనలో వెల్లడించారు.వచ్చే నెల జూన్ 5, 6 తేదీల్లో జరిగే ఈ పరీక్షకు రూ. 250 ఆలస్య రుసుంతో మే 17 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో మే 27 వరకు దరశాస్తు చేసుకొనేందుకు అవకాశం అధికారులు కల్పించారు. మే 28న హాల్ టికెట్లు అందుబాటులోకి తీసుకొస్తామని,జూన్ 28న ఫలితాలు వెల్లడించనున్నట్లు ఐసెట్ కన్వీనర్ అన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు, పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మే 17 నుంచి 20 వరకు అవకాశం ఉందని నర్సింహాచారి వెల్లడించారు.

## జెడిఎస్ నేత హెచ్.డి. రేవణ్ణపై కిడ్నాప్ కేసు..



బెంగళూరు : కర్ణాటకలో జెడి(ఎస్) నేత హెచ్‌డి. రేవణ్ణపై కేసు నమోదైంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఏ అభ్యర్థి, తన కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ నివాసితుల వేధింపులకు గురైన బాధితురాలిలో ఒకరిని కిడ్నాప్ చేసినట్లు ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. బాధితురాలు గతంలో హెచ్‌డి రేవణ్ణ ఇంట్లో పనిమనిషిగా ఆరేళ్ల పాటు పనిచేసిందని, ప్రజ్వల్ రేవణ్ణ ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు ఇటీవల విడుదలైన వీడియోల్లో పోలీసులు ఉన్నట్లు తెలిపారు. కిడ్నాపైన మహిళ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. తనపై అత్యాచారానికి గురైన ప్రజ్వల్ రేవణ్ణకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పకుండా అడ్డుకునేందుకు ఆమెను కిడ్నాప్ చేసినట్లు పోలీసులు తెలిపారు.బాధితురాలి కుమారుడు గురువారం సాయంత్రం మైసూరు జిల్లా కె.ఆర్. నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 29న కె.ఆర్. నివాసి అయిన సతీష్ బాబాన్న ఆమెను బలవంతంగా హెచ్.డి. రేవణ్ణ నివాసానికి తీసుకెళ్లారని, అప్పటి నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 26న తమ ఇంటికి వచ్చి తన తల్లిదండ్రులను బెదిరించారని పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. గతంలో ఆరేళ్ల పాటు తన తల్లి హెచ్.డి. రేవణ్ణ ఇంట్లో పనిచేశారని, మూడేళ్ల క్రితం గ్రామానికి తిరిగి వచ్చారని అన్నారు. హెచ్.డి. రేవణ్ణ ప్రకారం సతీష్ బాబా తన తల్లిని కిడ్నాప్ చేసారు, ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నారు. తన తల్లిని రక్షించాలని, వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నాను అని ఫిర్యాదు చేశారు.అయితే వారి వేధింపుల కేసులో హెచ్‌డి. రేవణ్ణ ముందస్తు బెయిల్. బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో నేడు ఆయన విచారణకు హాజరుకానున్నారు. రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణ దేశం నుండి పరారైన సంగతి తెలిసిందే.

## కర్ణాటక ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై అత్యాచారం కేసు నమోదు

బెంగళూరు:దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కర్ణాటక సెక్స్ స్కాండల్ కేసులో ప్రధాన నిందితుడైన మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణపై అత్యాచారం కేసు నమోదైంది. లైంగిక దౌర్జన్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక ఎంపీ రేవణ్ణపై కర్ణాటక పోలీసులు తాజాగా అత్యాచారం కేసు నమోదు చేశారు. ఎంపీపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక బృందం నమోదు చేసిన రెండో కేసు ఇది. ఐపీసీ సెక్షన్ 376(బీ)(ఎన్) (పలు మార్లు అత్యాచారం), 506 (నేరపూరిత బెదిరింపులు), 354(ఏ)(2), 354(బీ) (బలవంతంగా దుస్తులు తొలగించడం), సెక్షన్ 354(సీ)(నగ్న చిత్రాల అప్‌లోడ్), ఐటీ చట్టం కింద కేసు ఫైల్ చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌లో ఒకే ఒక నిందితుడిగా రేవణ్ణను చేర్చారు.కాగా, ఈ ఆరోపణలపై సిట్ గతంలో ప్రజ్వల్‌తో పాటు అతడి తండ్రి, మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణపై లైంగిక ఆరోపణలు, బెదిరింపులు, వెంటపడటం, మహిళ మర్యాదకు భంగం వాటిల్లేలా చేయడం తదితర ఆరోపణలపై కేసు నమోదు చేశారు. వారి ఇంట్లో సహాయకురాలిగా ఉన్న మహిళ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. హసన్ నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన కొన్ని అసభ్యకర చిత్రాలు వెలుగులోకి రావడంతో లైగింక దాడి ఆరోపణలు మొదలయ్యాయి.కానీ, ఆ వీడియోలన్నీ మార్ఫింగ్




చేసినవని ఎంపీ పేర్కొన్నారు. ఈ విషయమై తన పోలింగ్ ఏజెంట్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. కాగా, ప్రజ్వల్‌పై గ్లోబల్ లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసినట్టు సిట్ ప్రభుత్వానికి తెలిపింది. లైంగిక ఆరోపణలు వెలుగు చూడగానే దేశం వీడిన ప్రజ్వల్ ప్రస్తుతం జర్మనీలో ఉన్నట్టు సమాచారం. గురువారమే ఆయన సిట్ ముందు విచారణకు హాజరు కావాల్సి ఉండగా, ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన సెషన్స్ కోర్టును ఆశ్రయించారు.

## దేశంలోని కుమార్తెలు ఓడిపోయారు : ఒలింపిక్ విజేత సాక్షిమాలిక్

న్యూఢిల్లీ : బిజెపి ప్రకటన ముందు ఈ దేశంలోని కుమార్తెలు ఓడిపోయారని ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ ధ్వజమెత్తారు. రెజ్లర్లపై సభ్యుల వేధింపులకు, డబ్ల్యుఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ కుమారుడిని యుపిలోని కైసర్‌గంజ్‌లోక్‌సభ అభ్యర్థనగా బిజెపి ప్రకటించడంపై ఆమె మాట్లాడారు. శుక్రవారం ఎక్స్ వేదికగా అసంతృప్తి వ్యక్తం చేశారు. అథ్లెట్ల వృథా అయ్యాయని, ఎన్నోరోజులు ఎండ,వాన లెక్క చేయకుండా వీధుల్లో నిరసనలు చేపట్టినప్పటికీ.. బ్రిజ్ భూషణ్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు.తమ భవిష్యత్తును కూడా పణంగా పెట్టి ఆందోళనలు చేపట్టా.. ఇప్పటికి అతనిని అరెస్ట్ చేయలేదని అన్నారు. తమకు న్యాయం చేయాలని మాత్రమే తాము డిమాండ్ చేశామని పోస్ట్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ సంగతి పక్కన పెట్టండి.ఈ రోజు అలాంటి వ్యక్తి కుమారుడికి టిక్కెట్ ఇచ్చి దేశంలోని కోట్లాది మంది కుమార్తెల మనోధైర్యాన్ని



దెబ్బతీశారని, అతని ముందు దేశ ప్రభుత్వం ఇంత బలహీనంగా ఉందా అని నిలదీశారు. శ్రీరాముడి పేరుతో ఓట్లు మాత్రమే కావాలని, ఆయన చూపిన

అగ్రనేత



## సంపాదకీయం

శనివారం 04-05-2024

# విద్వేష రాజకీయాలు సరికాదు !

అన్ని పార్టీలది ఒకటే దారి. ఎన్నికల్లో ఓట్లు సంపాదించడం కోసం ఎదుటిపార్టీలపై బురదజల్లడం. లేని ఆరోపణలు చేయడం. విద్వేష ప్రసంగాలు చేయడం. ఈ కారణంగానే కెసిఆర్‌పై ఎన్నికల సంఘం 48 గంటల ప్రచార నిషేధం విధించింది. నిజానికి విద్వేష ప్రసంగాలు చేసే నాయకుడు ఎవరైనా నిషేధం విధించాలి. ఎన్నికల్లో తమ పార్టీ విధానాలు, ప్రజలకు ఏం చేయబోతున్నమో చెప్పాలే తప్ప..విద్వేష, అనవసర అపోహలు కలిగించే ప్రయత్నాలు చేయడం సరికాదు. ఇందులో రాజ్యాంగ సవరణ, రిజర్వేషన్ల రద్దు, వారసత్వ హక్కులపై పన్ను,ఎపిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి ఎన్నో అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇవన్నీ కూడా ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు, ఎదుటి పక్షాన్ని ఇరకాటంలో పెట్టడానికి మాత్రమే పనికి వస్తాయి. ఇవేవీ అంత సులువుగా కార్యరూపం దాల్చే అంశాలు కావు. నిజానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యా కూడా ప్రచారంలో ప్రస్తావనకు రావడం లేదు. ప్రజల సమస్యలను విడిచి రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా ఎన్నికల ఎజెండాను సెట్ చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ప్రజలు గుర్తించాలి. ఇకపోతే కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహిస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే బుజ్జగింపు రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. ఇలా చేసే దేశ విభజన జరిగిందన్న విషయాన్ని మరచి పోరాదు. ఏ వర్గాన్నయినా మచ్చిక చేసుకునే క్రమంలో భ్రమలు కల్పించే ప్రయత్నాలు ఎవరు చేసినా నేరంగానే చూడాలి. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్ఛిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. బిసిలు, నిమ్న కులాలను కూడా జనజీవన స్రవంతిలి కలిసి పోయేలా చూడాలే తప్ప వారిని వేరుగా చేసి చూసే రాజకీయాలను తిప్పికొట్టాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. పార్లమెంట్ ఎన్నికలు లక్ష్యంగా రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, ప్రకటనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే విపరీత పరిణామాలు రావచ్చు. భారతదేశంలో మాత్రమే ప్రజలంతా కలసిమెలసి జీవించే విధంగా ముందుకు సాగుతున్నారు.ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగాలి. భాజపా వ్యతిరేక గళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. ఎంతసేపు ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మ గా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని దుయ్యబడుతున్న తీరు సరికాదు. సమస్యలపై నిలదీయాల్సిన పార్టీలు, లేదా నేతలు రాజకీయ స్వలాభం కోసం బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మానుకోవాలి. మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణిని విడనాడాలి. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిం చడంలో నాలుకలు మడతపడేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో ఆయా పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా ఉండాల్సిందే. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇవన్నీ పక్కన పెట్టి దేశంలో లేని సమస్యలను ఎజెండాగా చేసి ప్రచారం చేయడంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ జాడ్యం నుంచి బయటపడాలి. ప్రజలకు తాయిలాలు ప్రకటించడం, భావోద్వేగాలు రెచ్చగొట్టడం పక్కన పెట్టాలి. కేవలం ప్రజా సమస్యలు, దేశ సమస్యలు ఎజెండాగా ఎన్నికల్లో ప్రచారం చేయాలి. అప్పుడే విశ్వసనీయత ఉంటుంది. అందుకు అన్ని పార్టీలు ముందుకు రావాలి. భావోద్వేగాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు బిజెపి కావచ్చు,కాంగ్రెస్ కావచ్చు.. ఇతర పార్టీలు కావచ్చు.. చేయరాదు. ఇలాంటి వాటిని ఇసి తీవ్రంగానే పరిగణించాలి. అలాంటి వారిని కెసిఆర్ లాగా ప్రచారానికి దూరం చేయాలి.

# మోడీ గ్యారెంటీలకు గ్యారెంటీ ఉందా?



న్యూఢిల్లీ,సాధారణంగా కంపెనీ కంపెనీలు బ్యాంకుల నుండి లబ్ధి పొంది తాము సంపాదించిన లాభాలను, సంపదను తిరిగి దాచుకుంటారని, ఆ సొమ్ము నుండి అవసరం ఉన్న ప్రజలకు సాధారణ రుణాలు అందిస్తారని ప్రజలంతా భావిస్తున్నారు. కానీ దీనికి పూర్తి విరుద్ధంగా కంపెనీలే బ్యాంకుల నుండి పెద్ద ఎత్తున రుణాలు తీసుకుంటున్నాయి. వాటిని తిరిగి చెల్లించకుండా ఎగ్గొడుతున్నాయి. కొన్ని కంపెనీలు, వ్యాపారవేత్తలు దివాలా తీసినట్లుగా ప్రకటించి అసలు, వడ్డీలు కట్టకుండా విదేశాలకు పారిపోయారు. వీరిలో 99 శాతం గుజరాతీ వ్యాపారులే ఉన్నారు.ఈ ప్రజాధనం బ్యాంకుల నుండి లూటీ చేసిన వారిని ఎక్కడ దాచుకున్నా అరెస్టు చేసి పట్టి తెస్తామని, వారి నుండి అణాపైసలతో సహా రాబడతామని, వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని, బహిరంగ వేలం వేస్తామని మోడీ నమ్మకంగా వాగ్దానం చేశారు. కానీ గత పదేళ్ళలో జరిగిందేమిటో ప్రజలకు తెలుసు. ఇలా బ్యాంకులను మోసగించి దోచుకున్న సొమ్మును ఎగవేసిన వారి రుణాలను, వడ్డీలను రిజర్వు బ్యాంకుపై మోడీ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి మాఫీ చేస్తున్నాయి.గత పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు చెందిన రూ. 30 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసి చరిత్ర సృష్టించింది.ఈ రూ. 30 లక్షల కోట్లు ప్రజల సొమ్ముకాదా?పైగా ఈ ప్రభువులకే తిరిగి రుణాలు అందించిన బ్యాంకులపై ప్రభుత్వం వత్తిడి చేస్తోంది. అందుకే రిజర్వు బ్యాంక్ గవర్నర్లు కొందరు కేంద్ర ప్రభుత్వంతో రాజీపడలేక రాజీనామాలు చేశారు. అంతేకాదు, కొన్ని సంస్థలలో గత పదేళ్ళ రూ. 55 లక్షల కోట్ల పన్నుల రాయితీలను కూడా ప్రభుత్వం ప్రకటించింది.2024 - 2025 బడ్జెట్‌లో కాంపెనీలపై పన్ను 33 శాతం నుండి 25 శాతం తగ్గింది. ఇటువంటి మోడీ ప్రభుత్వం ఆర్థిక విధానాలను కొందరు కుహనా మేధావులు సమర్థించటం శోచనీయం. అన్ని వర్గాలకు దేశ సంపదను ప్రభుత్వం దోచిపెడితే పర్వాలేదు. ప్రైవేటు వ్యాపారాన్ని, కార్పొరేటు రంగాన్ని ప్రోత్సహించవలసిందని కొందరు ఆర్థిక నిపుణులు లేదా ప్రభుత్వ సలహాదారులు సమర్థిస్తారు. కానీ పేదలకు సంక్షేమ కార్యక్రమాలు చేయడం, పేదలకు, వితంతువులకు, వికలాంగులకు మొదలైన వారికి పింఛన్లు ఇవ్వడం, రైతులకు రుణాలు మంజూరు చేయడం, రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వటం మాత్రం ప్రజాధనం వృథా చేయడమే గగ్గోలు పెడతారు.2014 బిజెపి ఎన్నికల ప్రణాళికలో దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికడతామని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మరీ ముఖ్యంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గిస్తామనీ, పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ అందిస్తామని అనేక గ్యారంటీ హామీలు ఇచ్చారు. కానీ గత పదేళ్ళలో అన్ని నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఉదా? గ్యాస్ సిలిండర్ ధర 2014లో రూ. 410 నుండి రూ. 906కు పెరిగింది. నిజానికి సిలిండర్ ధర రూ. 1200 చేరుకుని ఎన్నికల సమయం కనుక తాత్కాలికంగా కొంత తగ్గించారు. ఎన్నికల తరువాత వడ్డీతో సహా మరోసారి ధర ఘాతం తప్పదు. డీజిల్ ధర 2014 లో లీటర్‌కు రూ. 62 నుండి 2024లో రూ. 93 లకు పెరిగింది. అలాగే పెట్రోల్ ధర లీటర్‌కు రూ. 72 రూ. 106 లకు పెరిగాయి. వంట నూనె ధర కిలో రూ. 80 రూ. 160లకు, గోధుమపిండి ధర కిలో రూ. 35 నుండి రూ. 60లకు, కంది పప్పు ధర కిలో రూ. 75 నుండి రూ. 150లకు పెరిగాయి.ఇవే కాదు హొటళ్లలో రూముల కిరాయిలు, బస్ ఛార్జీలు, కూరగాయల ధరలు, మాంసం, చేపలు, సిమెం ట్, ఇనుము, స్కూల్ ఫీజు, ఆసుపత్రి బిల్లులు ఇలా అన్నీ అద్దూఅదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం ధరలను అదుపు చేయలేక చతికిలపడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్లనే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయని మోడీ ప్రభుత్వం చెబుతోంది. నిజానికి అంతర్జాతీయ మార్కెట్‌లో 2014లో 110 డాలర్లు ఉన్న ఒక బ్యారెల్ క్రూడాయిల్ ధర 2023 నాటికి 76 డాలర్లకు పడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆయిల్ బాండ్స్ పై తిరిగి చెల్లింపులు జరుగుతున్నాయని, ఈ ధరలు కూడా మరో అబద్ధం గట్టిగా చెబుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పుడు కూడా మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదు. దీనికి ప్రభుత్వం సమాధానం లేదు. ఉక్రెయిన్, రష్యా యుద్ధ సమయంలో రష్యా నండి యూరపు, గల్ఫ్ దేశాల కంటే తక్కువ ధరకే క్రూడాయిల్ భారత్ దిగుమతి చేసుకుంది. ఇండి యా రూపీ కన్వర్షన్ కూడా రష్యా అంగీకరించింది. అయినా మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గలేదు.మోడీ ప్రభుత్వ హయాంలో పెట్రోల్‌పై పన్ను లీటర్‌కు రెండు రెట్లు అంటే 9.48 శాతం నుండి 19.98 శాతం, డీజిల్ పై పన్ను లీటర్‌కు ఐదు రెట్లు అంటే 3.56 శాతం నుండి 15.58 శాతం పెరిగింది. అలాగే ఒక ఎల్‌పిజి సిలిండర్‌పై సబ్సిడీ రూ. 500 తగ్గిపోయింది. అలాగే ఉప్పు, పప్పు, బియ్యం, గోధుమలు, వంట నూనెలతో సహా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. షుగర్, బిపి మొదలైన నిత్యం వాడే మందుగోలీల ధరలు కూడా భారీగా పెరిగాయి. ఇతర సరకులపై కనీసం 12 % నుండి 18 % వరకు జిఎస్టి విధించారు.కాగా, సంపన్నులు వాడే కార్ల లాంటి విలాస వస్తువులపై మాత్రం కేవలం 4% జిఎస్‌టి విధిస్తున్నారు. ఇదెక్కడి న్యాయమో మోడీనే చెప్పాలి. అత్యంత ఖరీదైన డైమండ్స్‌పై కేవలం 1.5% జిఎస్‌టి మాత్రమే విధిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగడంతో రవాణా ఛార్జీలు విపరీతంగా పెరగడంతో దాని ప్రభావం అన్ని సరుకుల ధరల పెరుగుదలపై పడింది. పైగా సరుకుల ఉత్పత్తి కంపెనీలపైనే కాకుండా కొనుగోలు చేసే వస్తువులపై కూడా ఈ ప్రభుత్వం జిఎస్‌టి భారం మోపింది. 26.74 లక్షల కోట్ల అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంది. అన్ని రకాల సరుకులపై జిఎస్‌టి విధింపు ద్వారా మోడీ ప్రభుత్వం అదనంగా రూ. 31.25 లక్షల కోట్ల ఆదాయం పొందింది. అంటే ఈ రెండు రకాల పన్నుల ద్వారా మొత్తం మోడీ ప్రభుత్వానికి వచ్చిన అదనపు ఆదాయం 58 లక్షల కోట్లు.సూచించే సమయంలో రెండు డోసుల వ్యాక్సిన్ ప్రజలకు ఉచితంగా ఇవ్వడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అయిన ఖర్చు రూ. 36,500 కోట్లు మాత్రమే. వైరస్ వ్యాక్సిన్ ప్రజలందరికీ ఉచితంగా వేయలేదు.కొన్ని చోట్ల సింగిల్ డోస్ మాత్రమే ఉచితంగా వేశారు. కేవలం రూ. 150 లకే తయారైన వ్యాక్సిన్‌ను రూ. 600 నుండి రూ. 700 లకు ధరను పెంచి వ్యాక్సిన్ అమ్ముకోవడానికి సిరం ఇన్ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. వ్యాక్సిన్ అమ్మకాల ద్వారా వేల కోట్ల లాభాలు ఆర్జించిన ఈ సంస్థ యజమాని ప్రపంచంలో అత్యంత ఎక్కువ సంపద కలిగిన కుబేరులలో ప్రముఖుడయ్యాడు.అందుకు ప్రతిఫలంగా బిజెపికి ఎలక్టోరల్ బ్యాండ్స్ రూపంలో ఆ కంపెనీ రూ. వేయి కోట్లు సమర్పించుకుంది. కోవిడ్ సమయంలో మన దేశ వైద్య, ఆరోగ్య శాఖ ఎంత బలహీనంగా ఉందో ప్రపంచానికి తెలిసింది. కోవిడ్ రోగుల సంఖ్యకు సరిపడిన ఆసుపత్రులు, మందులు, బెడ్స్, ఆక్సిజెన్, విద్యుత్, మంచినీరు, పారిశుధ్యం మొదలైన మౌలిక సదుపాయాల కొరత కనిపించింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు ఆరు లక్షల మంది కోవిడ్‌తో మరణించారు.పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందించడానికి ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వానికి అయిన మొత్తం ఖర్చు కేవలం రూ. 4.6 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే. పెట్రోలియం బాండ్స్‌పై రుణాలు చెల్లించడానికి ప్రభుత్వానికి అయిన ఖర్చు కేవలం రూ. 1.03 లక్షల కోట్లు మాత్రమే.పెట్రోలియం బాండ్స్ రుణాల చెల్లింపు రూ. 1.03 లక్షల కోట్లు, ఉచిత వ్యాక్సిన్ రూ. 36,500 కోట్లు, గరీబ్ ఆహార యోజన రూ. 4.6 లక్షల కోట్లు కలిపినా 36,50,666 లక్షల కోట్లు మాత్రమే. కేంద్ర ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు. కానీ మోడీ ప్రభుత్వం జిఎస్‌టి, సెస్‌ల పేరుతో రూ. 58 లక్షల కోట్లు ప్రజల నుండి వసూలు చేసింది. వాస్తవానికి ప్రజల నుండి బిజెపి ప్రభుత్వం కొల్లగొట్టిన సొమ్ము 52 లక్షల కోట్ల రూపాయలు.ప్రధాన మంత్రిగా అత్యున్నత హోదాలో ఉన్న వ్యక్తి మోడీ. ఆయన నోటి నుండి వెలువడే ప్రతిమాట విలువైనది. కానీ ప్రధాని మోడీ గత పదేళ్ళలో బహుశా ఆయన మాట్లాడినందుకు అబద్ధాలు మరొక దేశాధినేత ప్రపంచం మొత్తంలో మాట్లాడరు. అది కూడా ఒక రికార్డు స్థాపించడం కాబోలు. లక్షలాది మంది గల బహిరంగ సభా వేదికల మీద నుండి ప్రసంగిస్తూ నిస్సంకోచంగా, ఎలాంటి తడబాటు లేకుండా ఆయన తేలికగా, అలఓకగా అబద్ధాలు చెప్పగలరు. టివి, ఇంటర్నెట్ ద్వారా వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఆయన వీడియో ప్రసంగాలు ప్రసారం అవుతాయి. కొన్ని కోట్ల మంది ఆయన వీడియోలు చూస్తారన్న ధ్యాస అయనకు ఉండదా! రాజస్తాన్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తూ కాంగ్రెస్ గెలిస్తే మీ సంపదను ముస్లింలకు పంచేస్తారు. తల్లుల మెడలోని మంగళసూత్రాలను వదలరు అంటూ ఒక మతాన్ని టార్గెట్ చేసి ఈ దేశ ప్రధాని మాట్లాడం తగునా? మన ఎన్నికల నియమావళికి, మన రాజ్యాం గ లౌకిక భావాలకు విరుద్ధమైన మాటలు ఆయన మాట్లాడారు.అన్ని రంగాలలో, విదేశీ సంస్థలు గుర్తింపు పొందిన దేశంగా. ప్రతి దానికి జాతీయ, అంతర్జాతీయ నివేదికలు వెల్లడించిన గణాంక వివరాలు నెట్‌లో అందరికీ అందుబాటులో ఉంటాయి. అబద్ధాల పునాదిగా నడుస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలు, మాటల నిజస్వభావాన్ని ప్రజలు తెలుసుకోలేరా? మనం మాట్లాడే ప్రతి మాటల్లో నిజాయితీని ఈ గణాంక వివరాలు పట్టిస్తాయి. తప్పులు మాట్లాడి బుకాయిస్తే ఈ ఆధునిక కాలంలో చెల్లుబాటు కావు.

# ఉద్యోగుల జీవితాలతో చెలగాటం

న్యూఢిల్లీ,కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ ప్రభుత్వోద్యోగులు ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళనచేస్తున్నా పట్టించుకోని మొద్దు నిద్రలో ప్రభుత్వాలు ఉన్నాయి. ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పెన్షన్లు తీసుకుంటున్న పాలకులు ఉద్యోగులను మాత్రం రోడ్డున పడేశారు. దీనిపై ఈ ఎన్నికల్లో ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్ రాజకీయ నాయకులకు ఎందుకన్న ఆలోచన చేయాలి. దీనిపై నేతలను నిలదీయాలి. ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటే బాగుండేది. ఇందులో టీచర్లు కూడా ఉన్నారు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న టీచర్లకు మన్నశ్శాంతి లేకుండా పాఠాలు చెప్పడం సాధ్యమా అన్నది ఆలోచన చేయాలి. 2004 జవవరి 1 నుంచి నూతన పెన్షన్ పథకం పేరుతో సిపిఎస్‌ను అమల్లోకి తెచ్చింది. అనంతరం యుపిఎ-1 సర్కారు పిఎఫ్‌ఆర్‌డిఎకి చట్టబద్ధత కల్పించారు. ప్రజాప్రతినిధులకు పెన్షన్లు, సౌకర్యాలు కల్పించుకుంటున్న దశలోఉద్యోగులు పట్ల నిర్దయగా వ్యవహరించడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయడం లేదు. సిపిఎస్ రద్దు కోరుతూ అఖిల భారత స్థాయిలో ఇప్పటికే తీవ్రస్థాయిలో సమ్మెలు జరిగాయి. సిపిఎస్ పరిధిలో దేశ వ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ఐక్య ఉద్యమాలు జోరందుకున్నాయి. వివిధ స్థాయిల్లో ధర్నాలు, సదస్సులు, చలో అసెంబ్లీ తదితర రూపాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు తమ భవిష్యత్తుపై ప్రభుత్వాన్ని నిలదీస్తు న్నాయి. ఉద్యోగులు రిటైరయ్యాక గౌరవ ప్రదంగా కనీస జీవనం సాగించడానికి ప్రభుత్వాలు పూచీ పడటం కనీస ధర్మం. సుప్రీం కోర్టు సైతం అదే చెప్పింది. పెన్షన్ అనేది సామాజిక భద్రతాంశం. ఖజానాకు భారం అన్న పేరుతో దాన్ని ప్రభుత్వాలు వదిలించు కోవాలను కోవడం సరికాదు. ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా కేంద్రం గ్రాట్యుటి ఉత్తర్వులిచ్చింది. ఎపి సైతం గ్రాట్యుటి, కుటుంబ పెన్షన్‌కు అవకాశం కల్పించినా ఉద్యోగులు దాచుకున్న మొత్తాన్నీ తిరిగి ఇవ్వాలని మెలిక పెట్టింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇరు రాజధానుల్లో వరుసగా నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం తప్ప చేసిందేమీ లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలు అణచివేయడం తప్ప సమ్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ది ప్రదర్శించడం లేదు. వీంతా బలమైన ఐక్యసంఘటనలుగా ఏర్పడి పోరాడుతూనే ఉన్నారు. సిపిఎస్ అమల్లోకొచ్చి దశాబ్దంన్నర కావస్తోంది. ప్రస్తుతం ఎపిలో అధికార, ప్రతిపక్షాలుగా ఉన్న టిడిపి, వైసిపిలు దానికి అనుకూలంగా నిలిచాయి. 2004 సెప్టెంబర్ నుంచే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తెచ్చి మరీ సిపిఎస్‌ను అమల్లో పెట్టింది. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర, బెంగాల్‌లో మాత్రమే అప్పుడు సిపిఎస్ అమలు కాలేదు. సిపిఎస్ అనేది ఉద్యోగులకు ఏ మాత్రం భరోసా లేని గందరగోళ వ్యవహారం. ఉద్యోగుల జీతాల్లో నెలకు పదిశాతం మినహాయించుకొని అంతే మొత్తంలో ప్రభుత్వం తన వాటాను జత చేస్తుంది. వాటితో ఉద్యోగులు రిటైరయ్యాక పెన్షన్ ఇస్తారు. పెన్షన్ ఎంత వస్తుందో తెలీదు. కనీస సమాచారం ఇచ్చే కార్యాలయం రాష్ట్రంలో లేదు. పైపెచ్చు సిపిఎస్ నిధులను షేర్ మార్కెట్‌లో పెడతారని సమాచారం. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఏ క్షణం షేర్ మార్కెట్ పుంజుకుంటుందో ఏ క్షణం కుప్పకూలుతుందో తెలీదు. రిటైరయ్యాక ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తీసుకోవాలంటే 30 శాతం ఆదాయపన్ను కట్టాలనడం మరీ దారుణం. సిపిఎస్ పర్యవసానాలు ఇంత ఘోరంగా ఉన్నందునే ఉద్యోగుల్లో అంతకంతకూ ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే.

# ఓడిన వారే లక్కీ

అమరావతి,ఏపీలో రాజకీయం చూస్తే హోరా హోరీ పోరు ఉంది. పోలింగ్ కి టైం దగ్గర పడింది. పట్టుమని పది రోజులు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీలూ మ్యానిఫెస్టోని రిలీజ్ చేశాయి. జగన్ తాను చేయగలిగింది ఇదే అంటూ పాత పథకాలకు కొంత నగదు అదనం చేసి చూపించారు. చంద్రబాబు చూస్తే ఆకాశమే హద్దు అన్నట్లుగా అన్ని వర్గాలకు హామీలు ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చారు. దీంతో ఎవరు గెలుస్తారు అంటే మళ్లీ సస్పెన్స్ గానే ఉంది. ఎందుకంటే మ్యానిఫెస్టోలోనూ అభివృద్ధి కంటే ఇద్దరి సంక్షేమమే ఎక్కువగా ఉంది. అదెలానో చెప్పిన ఆ సీఈవో దాని తోనే ఓట్ల పంట పండించుకోవాలని ఆశ ఆరాటం ఉంది. ఈ కావాలంటే కనుక ఈ ఇద్దరులో ఎవరు గెలిచినా కూడా ప్రభుత్వం నడపాలంటే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది అని అంటున్నారు. అదెలా అంటే వారు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఖజానా సపోర్ట్ ఏ మాత్రం సరిపోదు అని ఆర్థిక నిపుణులు తేల్చేస్తున్నారు. కచ్చితంగా ఆరు నెలల వ్యవధిలో ఇద్దరిలో ఎవరు పవర్ లోకి వస్తారని తేలిపోతారు. ఇక ఈ విషయంలో కూడా బాబు కంటే జగన్ కాస్త బెటర్ అని అంటున్నారు. ఎందుకంటే ఆయన హామీలు అన్నీ కూడా పాతవే. వాటిని అయిదేళ్ళు నడిపారు. కాబట్టి కిందా మీదా పడి కొంత వరకు ఉండవచ్చు. పైగా తక్షణం వేటికీ నగదు అదనంగా పెంచినది లేదు. పెన్షనర్లకు కూడా ఇచ్చేది చివరి సంవత్సరాల్లో పెట్టుకున్నారు. దాంతో జగన్ నెమ్మదిగా బండి లాగవచ్చు అని అంటున్నారు. అయితే ఆయనకు చిక్కు ఏమిటి అంటే అపోజిషన్ ఈసారి బలంగా ఉంటుంది. పైగా ఎక్కువ సీట్లు గెలిచి బాబు అసెంబ్లీకి వస్తారు. ఇక బీజేపీ కూడా కూటమిలో ఉంటుంది. అందువల్ల చూస్తే కనుక కేంద్రం నుంచి ఇంతకుముందు ఉన్న నిధులను కానీ అప్పులను కానీ ఉదారంగా జగన్ తెచ్చుకునే వెసులుబాటు అయితే లేకుండా చూడడంలో బాబు సక్సెస్ అవుతారు అని అంటున్నారు. ఒక విధంగా అష్ట దిగ్బంధనం చేసి మరీ జగన్ తో రాజకీయ యుద్ధమే అసెంబ్లీ లోపల బయట చేస్తారు అని అంటున్నారు. అలా జగన్ కి ఇబ్బంది పెద్ద ఎత్తున ఉంటుందని గతంలో ఠంచనుగా తన పథకాలను ఇచ్చుకుంటూ పోలేరని అంటున్నారు. ఇక ఇపుడు చంద్రబాబు విషయానికి వస్తే ఆయన పవర్ లోకి వస్తే కనుక ఆయన తక్షణం నెరవేర్చాల్సిన పథకాలు చాలా ఉన్నాయి.అన్నింటి కంటే నాలుగు వేలు వంతున సామాజిక పెన్షన్లు అది కూడా 66 లక్షల మందికి ఇవ్వాలి. ఇక వాలంటీర్లకు పదివేలు ఇచ్చి ఇంటింటికీ పథకాలు ఇప్పిస్తామని చెప్పారు. అది నెరవేర్చాలి. కొత్త ప్రభుత్వం వస్తూనే విద్యా సంవత్సరం కూడా మొదలవుతుంది. దానితో తల్లికి వందనం కింది ప్రతీ విద్యార్థికి ఇరవై వేలు ఎందుకు ఉంటే అందరికీ ఇవ్వాలి. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అంటున్నారు. ఆర్టీసీ కుదేల్ అయి ఉంది. అయినా ఫ్రీగా నడిపించాలి. ఇలా చాలా హామీలు తోసుకుని ముందే వస్తాయి. వీటితో పాటు ఫ్రీ సిలెండర్లు మూడు ప్రతీ ఇంటికీ అంటే కోటిన్నర కుటుంబాలకు ఈ లెక్క ఎంత అవుతుందో అన్నది కూడా ఆలోచన చేయాల్సిందే కదా. మొత్తం మీద చూస్తే లక్షల కోట్ల వ్యవహారంగా మారుతుంది. చంద్రబాబు ఈసారి హామీలు నెరవేర్చకుండా ఉండలేరు. అలాగని మానలేరు.బీజేపీ మ్యానిఫెస్టోని చేతిలో ముట్టలేదు, మోడీ ఫోటో పెట్టలేదు, దాంతో మీ బాధ మీరు పడండి అంటుంది. దీనితో చూస్తే ఆరు నెలలు కూడా కాకుండానే ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడిపోతుంది

# ఉద్యోగులకు కత్తిమీద సాము



గుంటూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న జరగనున్న పోలింగ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి పని ఒత్తిడి ఎక్కువగా ఉంటోందని ఉద్యోగులు అసంతృప్తిగా ఉన్నారు. రాష్ట్రంలో దాదాపు 4.10 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. 46,165 పోలింగ్ కేంద్రాలున్నాయి. దాదాపు నాలుగు లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. పోలీసు బందోబస్తుకు దాదాపు 2.20 లక్షల మంది సిబ్బంది హాజరయ్యారు. ఈసారి ఎన్నికలు పోటా పోటీగా జరుగుతుండటం, ఉపాధ్యాయులకు ఒక పార్టీ, సచివాలయ ఉద్యోగులు వద్దని మరో రాజకీయ పార్టీల ఫిర్యాదులతో అలజడి సృష్టించిన నేపథ్యంలో ప్రస్తుతం అన్ని రంగాలకూ చెందిన ఉద్యోగుల ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం చేయడం ఈసారి ప్రత్యేకత. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పోలింగ్ అధికారి (పిఒ), ఒక అసిస్టెంట్ అధికారి (ఎపిఒ), మరో నలుగురు ఒపిఒలు ఉంటారు. ప్రతి కేంద్రం ఒక సచివాలయ ఉద్యోగి కూడా ఉంటారు. వీరికి ఇంకుమార్‌కు బాధ్యత అప్పగిస్తారు. 12వ తేదీ ఉదయం 7 గంటల కల్లా వారికి కేటాయించిన నియోజకవర్గంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల విధులకు హాజరుకావాలి. 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తారు. మధ్యాహ్నం భోజనం అనంతరం వీరంతా వారికి కేటాయించిన గ్రామాలు, పట్టణాల్లోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలి. అక్కడే నిద్రించి ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ కేంద్రానికి కేటాయించిన ఆరుగురు ఉద్యోగుల పోలింగ్‌కు సన్నద్ధం కావాలి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 6 గంటల తరువాత ఓటర్ల క్యూలైన్లు ఉంటే వారందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే వరకు అవకాశం ఇవ్వాలి. ఏజెన్సీ జిల్లాల్లో మాత్రం సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగుస్తుందని ఎన్నికల కమిషన్ ఇప్పటికే ప్రకటించింది. ఇవిఎంలు మొరాయించినా, ఓటర్లు 80 శాతంపైన వచ్చినా పోలింగ్ సాయంత్రం 6 గంటల తరువాత కూడా జరిగే అవకాశం ఉంది. గత రాత్రి 10 గంటల వరకు కొన్ని ఎన్నికల పోలింగ్ జరిగిన పరిస్థితులున్నాయి.

### తక్కువ సిబ్బందితో ఎక్కువ పని

ఓటర్లు పెరిగిన సిబ్బంది పెరగడం లేదు. పోలింగ్ కేంద్రాలు పెరగడం లేదు. సగటున ఒక్కో పోలింగ్ 887 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.. ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో 1,500 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులకు ప్రతిసారీ వినియోగించే రాష్ట్ర ఉద్యోగాలు, ఉపాధ్యాయుల కొరత వల్ల ఈసారి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా కొంతమందికి పోలింగ్ విధులు కేటాయించారు. అప్పటికీ సరిపోలని కేంద్ర ఎన్నికల కమీషన్ అనుమతితో ఎన్నికల అధికారులు కాంట్రాక్టు ఉద్యోగులు, అంగన్‌వాడీ వర్గాలను కూడా ఎన్నికల విధులకు వినియోగించుకోవాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉద్యోగులు ఉదయం 7 గంటల నుంచి రాత్రి వరకు దాదాపు 12 గంటలకు పైగా ఎటువంటి విశ్రాంతి లేకుండా విధులు నిర్వహించాలి.పోలింగ్ ఎప్పుడు ముగిస్తే అప్పుడు ఇవిఎంలు, ఎన్నికల సామగ్రిని తీసుకుని ప్రతిఒక్కరూ ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్దకు వెళ్లాలి. వీటిని అక్కడ ఉన్న అధికారులకు అప్పగించి రాత్రికి ఇళ్లకు

# ఐదేళ్లల్లో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన

విజయవాడ,:కూటమి పార్టీల అభ్యర్థులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ తెలిపారు. ఉపాధి, ఉద్యోగాలు, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలని కోరుకుంటున్నారన్నారు. ఐదేళ్లల్లో ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. గత ఐదేళ్లల్లో ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తు నాశనం అయ్యిందని విమర్శించారు. డిగ్రీలు, పిజీలు చేసినా పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లారన్నారు. కొంతమంది గంజాయి వంటి దురలవాట్లకు బానిసగా మారుతున్నారన్నారు. టీడీపీ నేత నారా లోకేష్ ఇప్పటికే దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి, ఇరవై లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతారని హామీ ఇచ్చారు. ఎన్ఆర్ఐ వింగ్ తరపున కూడా లక్ష ఉద్యోగాలు ఇస్తామన్నారు. కూటమి పార్టీల తరపున చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగన్ కోడి కత్తి డ్రామా ఆడాడు నాడు ప్రజలు నమ్మారు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడాడు... ప్రజలు ఛీదరించుకున్నారు. అన్నిసార్లు ప్రజలను మోసం చేయాలంటే సాధ్యం కాదు' అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఎన్నికల హామీలు ఇవ్వకుండా ఐదేళ్లల్లో మోసం చేస్తూనే ఉన్నారన్నారు. వైసీపీ ప్రచారం నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని తెలిపారు. చంద్రబాబు క్రైసిస్ మేనేజర్ అని... సంక్షోభ పరిస్థితిలో కూడా సంపద సృష్టించ గలరన్నారు. 200 నుంచి 2000 పెన్షన్ పెంచిన చరిత్ర చంద్రబాబు ది అని చెప్పుకొచ్చారు.నవరత్నాలు పేరుతో ప్రజలను మోసం చేసిన చరిత్ర జగన్ ది అని అన్నారు. మద్య నిషేధం అన్న జగన్... కల్తీ మద్యం వ్యాపారిగా మారారని తెలిపారు. నాసిరకం మద్యం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆన్‌లైన్ కాకుండా నగదు మాత్రమే తీసుకుని దోచుకున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో టీడీపీ చాలా బలంగా ఉందని... కూటమి తరపున బీజేపీ, జనసేన తోడు అయ్యాయన్నారు. మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలయిక రాష్ట్ర దశ దిశ మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. ప్రజల సొంతింటి కలను చంద్రబాబు సాకారం చేస్తారన్నారు. విజయవాడలో ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్నివిధాలా విజయవంతం చేసేలా కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఏపీలో ఉన్న ప్రధాన సమస్యలను మోదీ దృష్టి కి తీసుకెళ్లి వివరిస్తామని అన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్న ఇబ్బందుల పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని కోరతామన్నారు. ప్రజలంతా కూటమి విజయం కోరుతున్నారన్నారు. చంద్రబాబు సీఎంగా అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలే ధీమాగా చెబుతున్నారని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# తెలుగుదేశం ఖాతాలోకే..

అమరావతి,ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల వేడి ఓ రేంజ్ లో ఉంది. వేసవి వడగాడ్పులు ఎన్నికల హీట్ ముందు శీతల పవనంగా మారిపోతున్నాయి. రాష్ట్రం మొత్తం ఒకెత్తైతే గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలలో ఎన్నికల పోరు మరో ఎత్తు అన్న భావన నిన్నమొన్నటి వరకు ఉండేది. ఎన్నికలు 11 రోజుల్లో జరగనున్నాయి. ఫలితాలు రావడానికి జూన్ 4 వరకు వేచి చూడాలి. అయితే గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ దాకా, ఫలితం దాకా వేచి చూడాల్సిన పని లేదంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న సర్వేలు కుండబద్దలు కొటుతున్నాయి. అయితే కోడ్ అమలులో ఉన్నందున ప్రిపోల్ సర్వేలపై నిషేధం ఉన్న నేపథ్యంలో సామాజిక మాధ్యమంలో వచ్చే సర్వేల ప్రామాణికతను నిర్ధారించలేము. అయితే.. ప్రజల మూడ్ ను గమనించినట్లైతే ఆ సర్వేలలో నిజమెంతో ఇట్టే అవగతమైపోతుంది.ర్వే పేరుతో సామాజిక మాధ్యమంలో తెగ వైరల్ అవుతున్న సర్వే ఏపీలో తెలుగుదేశం కూటమి ఘన విజయం ఖాయమని. కోడ్ అమలులోకి రావడానికి ముందు వచ్చిన దాదాపు డజన్ సర్వేలు కూడా ఇదే విషయాన్ని తెలిపాయి. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయిన రైజ్ సర్వే కూడా అదే చెప్పింది. తెలుగుదేశం 108 నుంచి 120 స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపడుతుందని తెలుస్తోంది. గత సర్వేలు కూడా దాదాపుగా ఇదే ఫలితాన్ని వెలువరించిన నేపథ్యంలో ఇదేమంత ఆశ్చర్యం కలిగించింది. కానీ ఈ సర్వేలో గుడివాడ, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గాలలో అధికార పార్టీ అభ్యర్థులు పరాజయం ఖరారైందని సర్వే. ఈ రెండు నియోజకవర్గాల పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.ఎందుకంటే ఈ రెండు నియోజకవర్గాలలో అధికార పార్టీ అభ్యర్థులుగా రంగంలో ఉన్న కొడాలి నాని, వల్లభనేని వంశీ రాజకీయ ప్రయాణం తెలుగుదేశంతో ఆరంభమైంది. ఇరువురూ తరువాత వైసీపీలో చేరారు. రాజకీయాలలో పార్టీలూ మారడం అరుదేమీ కాదు. కానీ వీరు తెలుగుదేశం నుంచి వైసీపీ గూటికి చేరిన తరువాత తెలుగుదేశంపై నోరుపారేసుకున్న తీరు సర్వత్రా విమర్శలకు తావిచ్చింది. రాజకీయ విమర్శలు చేస్తే వారి పట్ల ప్రజలలో ఇంత ఆగ్రహం వ్యక్తమయ్యేది కాదు. కానీ ఇరువురూ కూడా తెలుగుదేశం అధినేత, ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలకు దిగారు.దీంతో తెలుగుదేశం పార్టీ కూడా ఈ రెండు నియోజకవర్గాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గుడివాడలో నాని, గన్నవరంలో వల్లభనేని వంశీ ఓటమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా వ్యవహరించి అభ్యర్థుల ఎంపిక చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఈ రెండు నియోజకవర్గాల పట్ల సర్వత్రా ఆసక్తి. ఈ నేపథ్యంలోనే రైజ్ సర్వేలో కొడాలి నాని, వల్లభనేని వంశీ ఓటమి బాటలో ఉన్నారని వెల్లడి కావడంతో తెలుగుదేశం శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రైజ్ సర్వే ప్రకారం గుడివాడలో వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని కంటే తెలుగుదేశం అభ్యర్థి వెనిగండ్ల రాముకు ప్రసిద్ధి ఎక్కువగా ఉందని తెలిపారు. కొడాలి నాని గుడివాడ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎన్నికయ్యారు. ఇందులో రెండు సార్లు తెలుగుదేశం అభ్యర్థిగా, ఆ తరువాత వరుసగా రెండు సార్లు వైసీపీ అభ్యర్థిగా గెలిచారు. ఐదో సారి మాత్రం కొడాలి నానికి గుడివాడలో శృంగభంగం తప్పదని అంటున్నారు. ప్రజా వ్యతిరేకతను ముందుగానే పసిగట్టిన వైసీపీ అధిష్ఠానం ఒక దశలో గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కొడాలి నానిని తప్పించాలని కూడా యోచించిందని పార్టీ వర్గాలకు చెందిన వారు చెబుతున్నారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించి విపక్షంపైనా, విపక్ష నేత, ఆయన కుటుంబ సభ్యులపైనా అనుచిత భాషా ప్రయోగంతో చేసిన విమర్శలూ ప్రజలలో కొడాలి నాని ప్రతిష్టను దిగజార్చడమే కాకుండా, వారి ఆగ్రహానికి కూడా కారణమయ్యాయి. ఆ ప్రజాగ్రహమే రైజ్ సర్వేలో ప్రతిఫలించినట్లు కనిపిస్తోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.ఇక గన్నవరం అధికార పార్టీ అభ్యర్థి వల్లభనేని వంశీ విషయానికి వస్తే ఆయన ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా రెండు సార్లు గెలుపొందారు. 2014, 2019 ఎన్నికలలో ఆయన తెలుగుదేశం అభ్యర్థిగా విజయం సాధించారు. అయితే 2019 విజయం తరువాత ఆయన తెలుగుదేశం పార్టీని వీడి జగన్ గూటికి చేరారు. గన్నవరంలో గెలుపు తన బలం అని భ్రమించిన వంశీ తెలుగుదేశంపైనా, తెలుగుదేశం నాయకత్వంపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి గుండు సున్నా చుట్టేశారు. ఈ నేపథ్యంలోనే ఆయన నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అది ఆయన నామినేషన్ దాఖలు ర్యాలీలో ప్రస్ఫుటంగా కనిపించింది. దీనితో తెలుగుదేశం బలం కానీ, తన విజయానికి తన బలానికి కారణం కాదన్న విషయం వంశీకి బోధపడినట్లైంది.

# రాజ్యాంగ మార్పు.. రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ యత్నాలు..

హైదరాబాద్,ఆరెస్సెస్ ఎజెండా మేరకు రాజ్యాంగాన్ని మార్చేందుకు, రిజర్వేషన్లను రద్దు చేసేందుకే బీజేపీ 400 ఎంపీ సీట్ల నినాదాన్ని ఎత్తుకుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ మేరకు కొన్ని ఆధారాలను వెల్లడించారు. ఈ ఎన్నికల్లో ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధి ప్రచారాంశాలు కాదని అన్నారు. రాజ్యాంగం మార్చాలా? మార్చకూడదా? రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అన్నదేనని చెప్పారు. రాజ్యాంగానికి.. రిజర్వేషన్లకు అనుకూల, వ్యతిరేకవర్గాల మధ్య పోరుగా ఈ ఎన్నికలను రేవంత్ అభివర్ణించారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ మార్పు.. రిజర్వేషన్ల రద్దు ఆలోచనలు, ప్రయత్నాలకు సంబంధించి బీజేపీ, ఆరెస్సెస్ వివిధ సందర్భాల్లో తీసుకున్న చర్యలు, చెప్పిన మాటలను రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సమయం సందర్భం వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని మార్చాలని, కులాల ప్రాతిపదికన ఏర్పాటైన రిజర్వేషన్లు రద్దు చేయాలన్నదే ఆరెస్సెస్ మూల సిద్ధాంతామని చెప్పారు. దానిని అమలు చేయడమే బీజేపీ ఎజెండా అని అన్నారు. ఆ పనిని 2024లో పూర్తి చేయాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై దేశస్థాయిలో చర్చ సాగడంతోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తనపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసి అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. సీఎంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు అండగా ఉండటం, మాట్లాడటం తప్పా? అని ప్రశ్నించారు.

వాజ్‌పేయి హయాంలోనే కమిషన్

ప్రధానిగా వాజ్‌పేయి ఉన్న కాలంలో రాజ్యాంగం మార్పు అంశంపై పరిశీలనకు 2000 సంవత్సరం ఫిబ్రవరి 22న జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్‌ను నియమించగా, 2004లో కమిషన్ నివేదిక సమర్పించిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2004లో భారత్ వెలిగిపోతుందంటూ ఎన్డీఏ నినాదాన్ని ప్రజలు తిరస్కరించి, యూపీఏ-1 ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడంతో అప్పుడు రాజ్యాంగ మార్పు ప్రమాదం తప్పిందని చెప్పారు. ఆ కమిషన్ నివేదికను దాచిపెట్టుకుని 2024లో 2/3 మెజార్టీ వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలన్న ప్రణాళికలు వేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సీఎంగా తాను చేసిన ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వకుండా ఎన్నికల్లో నెగ్గడానికి ఈడీ, ఐటీ, సీబీఐలను వినియోగించినట్లుగా తనపై ఢిల్లీ పోలీసులను ప్రయోగిస్తున్నదని విమర్శించారు.

ఆరెస్సెస్ సిద్ధాంతకర్త గోల్వాల్కర్, ఎన్‌జీ వైద్య దళితులకు సమానత్వం.. హక్కులు లేని హిందూ రాష్ట్రమే మేలన్నారని, దురదృష్టవశాత్తూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందని రాశారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన దళితులకు, మిగతావారికి రిజర్వేషన్లు ఇవ్వడాన్ని తన పుస్తకంలో వ్యతిరేకించారని తెలిపారు.

మండల్ అంటే కమండల్ అన్నారు

1990లో బీపీ మండల్ కమిషన్ నివేదిక మేరకు 50శాతం జనాభా ఉన్నబీసీలకు 25శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామనగా, అద్వానీ కమండల్ పేరు మీద రథయాత్ర చేపట్టిన సంగతిని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం రిజర్వేషన్లు న్యాయసమ్మతమేనని, బీసీ జనాభా గణించి 50 శాతం మించకుండా రిజర్వేషన్ అమలు చేయాలని ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో చెప్పిందని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు రిజర్వేషన్ల పెంపు కోసం వినతి పత్రాలు అందించగా, ఆ మేరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్నచోట బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అందులో భాగంగానే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనకు చర్యలు చేపట్టిందని తెలిపారు. 1925లో ఏర్పాటైన ఆరెస్సెస్.. హిందూ దేశం, కులాల ఆధారిత రిజర్వేషన్ల రద్దు, యూనిఫామ్ సివిల్ కోడ్, 370 ఆర్టికల్ రద్దు వంటి ఎజెండా అంశాలను బీజేపీ ఇప్పటికే పూర్తి చేసిందని చెప్పారు. మిగిలిన రాజ్యాంగ మార్పు.. రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్ల నినాదం ఎత్తుకున్నారని వివరించారు. అందుకోసం అన్ని రకాల అడ్డదారులు కూడా తొక్కుతున్నారని, ఎంపీ ఎన్నికను సైతం బెదిరించి ఏకగ్రీవం చేసుకునే దుర్మార్గానికి తెగబడ్డారని ఆరోపించారు.మోదీ ప్రభుత్వంలో స్పీకర్‌గా ఉన్న సుమిత్రా మహాజన్ సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ రిజర్వేషన్లు పదేళ్ల కాలానికి ప్రతిపాదించారని, వాటిని పొడిగించుకుంటూ వెళ్లడం దేశ ప్రగతికి దోహదం చేస్తుందా? అని ప్రశ్నించారని రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రి అనంతకుమార్ హెగ్డే 2017లో రాజ్యాంగంపై తనకు గౌరవం ఉందని, అయితే రానున్న రోజుల్లో అది మారనుందని, తామున్నది అందుకేనని చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. మరో మంత్రి మన్‌మోహన్ వైద్య కూడా ఇదే చెప్పారన్నారు. తాను మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు, రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని ఆరోపిస్తే ప్రధాని మోదీ, అమిత్ షా వివరణ ఇవ్వకుండా తనపై కేసులు పెట్టారని విమర్శించారు. తాను చేసిన వ్యాఖ్యలు తప్పైతే వాజపేయ్ ప్రభుత్వం జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ను నియమించడాన్ని, కమిషన్ ఇచ్చిన నివేదికను, కేంద్రమంత్రులు మంత్రులు, స్పీకర్ మాట్లాడిన మాటలను మీరు తప్పుబడుతున్నారో లేదో ముందు మోదీ, అమిత్ షా ప్రజలకు చెప్పాలని



రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. ఇప్పటిదాకా బీజేపీ ప్రభుత్వాలకు భారీ మెజార్టీ లేక కూటమి కుంపట్లతో వాళ్లు అనుకున్న రాజ్యాంగం మార్పు, రిజర్వేషన్ల రద్దు పనులు సాధ్యం కాలేదన్నారు.

రాజ్యాంగం మార్పు కోసమే ప్రతిపక్షాల ప్రభుత్వాల కూలదోత

రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ కావాలని, అందుకే 400 సీట్లను బీజేపీ అడుగుతున్నదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. అలాగే సగం రాష్ట్రాల ఆమోదం అవసరం ఉన్నందున ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొడుతున్నదని ఆరోపించారు. ఇందులో ప్రతిపక్ష పార్టీలను చీల్చి, ప్రతిపక్ష పార్టీలను పడగొట్టి తమ ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకుంటున్నదని విమర్శించారు. ఈసారి బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు, రాజ్యాంగం మార్పునకు దారితీస్తాయన్నారు. ఇండియా కూటమికి మెజార్టీ వస్తే 50 శాతం పరిమితిని తొలగించి, రిజర్వేషన్లు పెంచుతుందని వెల్లడించారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో సంక్షేమం, అభివృద్ధి పక్కకుపోయి, రాజ్యాంగాన్ని మార్చాలా? రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అన్నదానిపైనే చర్చలు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఎటువైపు ఉండాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు రాజ్యాంగానికి.. రిజర్వేషన్లకు అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య పోరుగా ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలని రేవంత్ అభివర్ణించారు. తాను పెడుతున్న ఈ చర్చ తన కోసమో, కాంగ్రెస్ పార్టీ కోసమో కాదన్నారు.

ఢిల్లీ సుల్తానుల కేసులకు భయపడను

తాను ఢిల్లీ సుల్తానులకు భయపడేవాడిని కాదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఇచ్చిన సీఎం పదవిని బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకు రాజ్యాంగం రక్షణకు, రిజర్వేషన్ల పరిరక్షణకు ఉపయోగిస్తానని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా దళిత, గిరిజన, బలహీనవర్గాలకు అండగా నిలబడకుండా లొంగిపోతానని ఢిల్లీ సుల్తానులు ఎందుకు అనుకుంటున్నారో తనకు అర్థం కావడంలేదని వ్యాఖ్యానించారు. పోలీసు కేసులకు, జైళ్లకు తాను భయపడుతానో లేదో మీతో చీకట్లో రోజూ మాట్లాడే కేసీఆర్‌ను అడిగితే చెబుతారని బీజేపీ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఢిల్లీ పోలీసుల నోటీసులకు తమ మహిళా న్యాయవాదితో సమాధానం పంపిస్తే ఆమె పట్ల దురుసుగా ప్రవర్తించారని రేవంత్ ఆరోపించారు. తనపై ఫిర్యాదుదారుగా బీజేపీ నేతలులేరని, కేంద్ర హోంశాఖ ఓ రాష్ట్ర సీఎంపై నాన్ బెయిల్‌బుల్ కేసులు పెట్టడం ద్వారా భయపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. ఏదో దేశ భద్రతకు ముప్పువచ్చినట్లుగా హడావుడి చేశారని ఆరోపించారు. తనపై జరిగిన ఈ కేసుల దాడి తెలంగాణ ప్రజలపై దాడిగా రేవంత్ అభివర్ణించారు. హోంశాఖ మంత్రి కింద ఉండే ఢిల్లీ పోలీసులను ప్రయోగించి, తనపై ఒత్తిడి తీసుకొచ్చి ఎన్నికల ప్రచారం చేయకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. సీఎం ఎవరైనా ఫేక్ వీడియోలు తయారు చేయరని, తనకు ఫేక్ వీడియోలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎవరో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు తనను బాధ్యుడిని చేస్తున్నారని ఆరోపించారు.

బీజేపీ చెప్పేదానికి చేసే దానికి పొంతన ఉండదు

ఈ దేశంలో మతపరమైన రిజర్వేషన్ లేదని, ముస్లింలకు రిజర్వేషన్ బీసీ ఇ గ్రూపు కింద ఇచ్చారని రేవంత్ చెప్పారు. గోవధకు వ్యతిరేకమనే వారు లూలూ బ్రదర్స్‌కు అనుమతి ఇచ్చారని చెప్పారు. అదాని, ప్రధాని ఈస్టిండియా కంపెనీల మాదిరిగా సూరత్ నుంచి వచ్చి కార్పొరేట్ల కోసం రిజర్వేషన్లు రద్దు చేసి, దేశాన్ని గుప్పిట్లో పెట్టుకోవాలని సూచిస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర సంస్థలను మోదీ కార్పొరేట్లకు అప్పనంగా అమ్మేశారని, నవరత్నాల భారీ పరిశ్రమలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు నీరుగార్చారని విమర్శించారు. కిషన్‌రెడ్డికి నిజాయితీ ఉంటే కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

అసలు మోదీ బీసీనే కాదు..

తాను ఓబీసీ నేత అని మోదీ చెప్పుకుంటారు కానీ ఆయన బీసీ కాదని, కన్వర్టెడ్ బీసీ అని సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గుజరాత్ సీఎం కాకముందు మోదీ కులం ఓసీనే అని చెప్పారు. సీఎం అయ్యాక మోదీ తన కులాన్ని బీసీ జాబితాలో కలిపారని వెల్లడించారు. మోదీ కన్వర్టెడ్ బీసీ కాబట్టే.. బీసీలపై ఆయనకు ప్రేమ లేదని అన్నారు. అబద్ధాల యూనివర్శిటీకి ప్రధాని మోదీ వీసీ, అమిత్ షా రిజిస్ట్రార్ అని ఎద్దేవా చేశారు. గతంలో ప్రధాని మన్మోహన్‌సింగ్‌పై తనను చంపేందుకు సుపారి ఇచ్చినట్లు మోదీ చేసిన ఆరోపణలే ఇందుకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు.

# తారెత్తిస్తున్న ఎండలతో ప్రజల బెంబేలు



నిజామాబాద్, జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. ముమ్మందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. గత నాలుగు రోజులుగా సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే

# పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు

విజయవాడ,పెన్షనర్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. మే 1 నుంచి మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేస్తామంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం మేడే బ్యాంకులకు సెలవు కావడంతో ఈరోజు ఉదయం నుంచి బ్యాంకుల వద్దకు పెన్షనర్లు చేరుకున్నారు. పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పెన్షన్‌దారులు పడిగాపులు కాస్తున్నారు. తీరా పెన్షన్లు పొందే క్రమంలో బ్యాంకు అధికారులు చెబుతున్న రూల్స్‌తో పింఛన్‌దారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వృద్ధులు, వికలాంగులు బ్యాంకులకు వచ్చి పెన్షన్లు తీసుకునే క్రమంలో బ్యాంకు అకౌంటు రన్నింగ్‌లో లేదని బ్యాంక్ యాజమాన్యం చెబుతోంది. బ్యాంకు అకౌంటు రన్నింగ్‌లో పెట్టుకోవాలంటే ఆధార్ జిరాక్స్, పాన్ జిరాక్స్, బ్యాంకు వాళ్ళు ఇచ్చిన అప్లికేషన్ ఫిలప్ చేసి ఇవ్వాలని బ్యాంక్ సిబ్బంది రూల్స్ పెట్టారు. ఇవి రెండు ఇస్తేనే అకౌంట్ ఆపరేషన్‌లోకి వస్తుందని బ్యాంక్ సిబ్బంది చెబుతున్నారు. ఈరోజు సాయంత్రం అకౌంట్‌ఆపరేషన్‌లోకి వస్తుందని, రేపు వచ్చి డబ్బులు తీసుకోవాలని బ్యాంక్ అధికారులు తెలిపారు. అయితే కొందరు పెన్షనర్లకు అసలు పాన్‌కార్డు అంటే ఏంటో కూడా తెలియని పరిస్థితి. చదువురాని తమని ఇంత ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వృద్ధులు కన్నీరు పెట్టుకుంటున్నారు. తమను ఇలా ఎన్ని రోజులు ఎండల్లో తిప్పుతారని పెన్షన్‌దారులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బ్యాంక?ల వద్ద పెన్షన్‌దారులు ఎదురుచూపులు చూస్తున్నారు. మారుమూల గ్రామాల్లో బ్యాంక్ శాఖలు లేకపోవడంతో మండల కేంద్రాల్లోని బ్యాంక్‌లకు ఆటోలు, బస్‌లలో పెన్షన్‌దారులు చేరుకుంటున్నారు. కాగా.. రాష్ట్రంలో 48 లక్షల 96 వేల మంది పెన్షన్ దారులకు బ్యాంక్ అకౌంట్‌లు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. అయితే మెజారిటీ బ్యాంక్ అకౌంట్లు ఇన్‌ఆపరేట్ మోడ్‌లో ఉన్నాయని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అకౌంట్ల ఆపరేషన్ మోడ్‌లోకి తీసుకురావాలంటే కొంత అమౌంట్ కూడా డిపాజిట్ కింద ఉంచాలని బ్యాంక్ సిబ్బంది తెలిపారు. పాన్ కార్డు అంటే ఏమిటో చదువు రాని వాళ్లకు తమకు ఎలా తెలుస్తుందని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రశ్నించారు. సచివాలయాలలో తమకు పెన్షన్లను ఇవ్వకుండా బ్యాంకుల చుట్టూ తిప్పటం ఎంత వరకు సమంజసం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎండలకు నిన్ననే ఇద్దరు మృతి చెందారని, ఇంకెంత మందిని బలి కోరతాడు ఈ జగన్ అంటూ పెన్షనర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పవర్ పొలిటిక్స్

విజయవాడ : ఏపీలో వైసీపీ సింగిల్ సింహం పేరుతో ఎన్నికల బరిలోకి దిగింది. 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థా నాల్లో పోటీ చేస్తోంది. 32 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, 14 మంది సిట్టింగ్ ఎంపీలను పక్కనపెట్టింది. సామాజిక వర్గ సమీకరణను పరిశీలిస్తే 29 మంది ఎస్సీలు, ఏడుగురు ఎస్టీ, 48 మంది బీసీలకు సీట్లు కేటాయించింది. 19 మంది మహిళలు, ఏడుగురు మైనార్టీలకు సీట్లు ఇచ్చింది. వైనాట్ 175 నినాదంతో రంగంలోకి దిగిన వైసీపీకి నవరత్నాలే బలం. సామాన్యులే స్టార్‌లు. 2014 ఎన్నికల్లో 1,28,40,033 (44.60 శాతం) ఓట్లతో 67స్థానాలను కైవశం చేసుకుంది. ప్రత్యర్థి టీడీపీ 44.90 శాతం ఓట్లతో 102 స్థానాల్లో గెలిచి అధికారం చేపట్టింది. కేవలం 0.30 శాతం ఓట్ల తరుగుతో టీడీపీ అధికారాన్ని అందుకోలేక పోయింది. ఇక 2019 ఎన్నికల్లో ఒక్కచాన్స్ నినాదంతో 1,56,88,569 ( 49.95 శాతం) ఓట్లతో 151 స్థానాల్లో గెలిచింది. అధికారాన్ని అందుకుంది. అయిదేళ్ల పాలనలో నవరత్నాలతో ప్రజలను ఆకట్టుకుంది. ఏకంగా ?2,70,000 కోట్లు డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్స్‌ఫర్)లో అందజేసింది. ఒక రకంగా మహిళలు, రైతుల్ని వశం చేసుకునే యత్నం చేసింది. నిజమే ఈ పార్టీ మళ్లీ అధికారంలోకి రాకపోతే ఈ సంక్షేమ ఫలాలు చేజారినట్టే అనే భావనను వైసీపీ సృష్టించింది. అందుకే ధీమాగా ఒంటరి పోరుకు దిగింది.

గెలవాల్సిందే.. కూటమి ధ్యేయం

ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా బరిలోకి దిగాయి. 144 ఎమ్మెల్యే, 17 లోక్‌సభ స్థానాల్లో టీడీపీ, 10 ఎమ్మెల్యే, 6 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ, 21 ఎమ్మెల్యే, 2 లోక్‌సభ స్థానాల్లో జనసేన పోటీ చేస్తున్నాయి. ఎట్టి పరిస్థితిలోనూ గెలిచి తీరాల్సిందేనని కూటమి తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించింది. 2014 ఎన్నికల్లో బీజేపీతో టీడీపీ జత కలిసింది. జనసేన ఎలాంటి ప్రయోజనం కోరకుండా ఈ కూటమికి మద్దతు పలికింది. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి 1,35,48,599 (47.10 శాతం) ఓట్లతో 106 స్థానాల్లో విజయం సాధించి అధికారాన్ని అందుకున్నాయి. ఇందులో బీజేపీకి వచ్చిన ఓట్లు 6,32,599 (2.20 శాతం) ఓట్లతో నాలుగు స్థానాల్లో గెలిచింది. ఇక 2019 ఎన్నికలను పరిశీలిస్తే టీడీపీ, జనసేన, బీజేపీ విడిగా పోటీ చేశాయి. తమ సొంత బలాన్ని పరీక్షించుకున్నాయి. ఫలితంగా టీడీపీకి 1,23,04.668 (39.17 శాతం) ఓట్లతో 23 స్థానాలకు పడిపోయింది. ఏకంగా 79 స్థానాల్లో ఓడిపోయింది. ఇక ఉభయ కమ్యూనిస్టులు , బీఎస్పీతో కలిసి పోటీ చేస్తే జనసేనకు 17,36,811 (5.53 శాతం) ఓట్లు రాగా.. కేవలం ఒక స్థానంలో గెలిచింది. సహచర పార్టీల జాడే లేదు. బీజేపీ 173 స్థానాల్లో పోటీ చేసింది. కేవలం 2,63,849 (0.84 శాతం) ఓట్లు రాగా.. అన్ని స్థానాల్లోనూ డిపాజిట్లు గల్లంతు అయ్యాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ, జేఎస్పీ, బీజేపీ బలాన్ని గమనిస్తే 45.04 శాతం ఓట్లు లభించాయి. అంటే కేవలం 4.91 శాతం తేడాతో ఈ కూటమి అధికారాన్ని కోల్పోయినట్టు అంచనా. ఎందుకంటే అవి విడివిడిగా పోటీ చేయటంతోనే ఈ స్థితి.

మనుగడే కాంగ్రెస్ లక్ష్యం

జాతీయ కాంగ్రెస్ పార్టీ స్వయం కృతాపరాథంతో ఏపీలో ఉనికినే కోల్పోయింది. కేంద్రంలో రెండు సార్లు అధికారంలోకి తీసుకువచ్చిన ఆంధ్ర ప్రజల మనోభావాలను సోనియాగాంధీ గుర్తించలేదు. రాష్టం విభజిస్తే తెలంగాణలో సీట్లు ఖాయమనే ఊరింతతో ఏపీ విభజనకు తలూపింది. అంతే.. 2014 ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు అయ్యాయి. ఏపీలోని 175 స్థానాల్లో పోటీ చేస్తే 8,02,452 (2.80 శాతం) ఓట్లు రా గా.. ఒక్క సీటునూ గెలవలేదు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే దొరకలేదు. దొరికినోళ్లకు దొరికినట్టు సీట్లు ఇచ్చి 174 స్థానాల్లో పోటీ చేస్తే 3,68,810 (1.17 శాతం) ఓట్లు వచ్చాయి. ఏపీలో కాంగ్రెస్ పార్టీ అంపశయ్య మీద ఎక్కింది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పునర్జీవనంతో ఏపీలో కాంగ్రెస్ వర్గాల్లో ఆశలు పెరిగాయి. ఇప్పటికే వైసీపీలో తమకు ప్రాధాన్యం దక్కటం లేదనే వ్యథలో ఉన్న పాత కాంగ్రెస్ వర్గాలు.. షర్మిల రాకతో తిరిగి పాత గూటికి క్యూకట్టారు. అధికారంలోకి ఎలాగూ రాలేం. కానీ తమ పార్టీ ఉనికిని కాపాడితే.. భవిష్యత్తులో తెలంగాణ, కర్నాటకలో మాదిరిగా ఏపీలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పాత తరం నేతలు భావిస్తున్నట్టు తెలుస్తోంది.

కింగ్ ఎవరు? కింగ్ మేకర్లు ఎవరు?

58 నెలలుగా నవరత్నాలు వెదజల్లి జనాన్ని మచ్చిక చేసుకున్న తరుణంలో తిరిగి అధికారాన్ని అందుకుంటుమని వైసీపీ ఆశిస్తోంది. కానీ.. ఇదే తరుణంలో నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీరని అసంతృప్తి పెరిగింది. సహజంగా ప్రతి ప్రభుత్వ వ్యతిరేకతను మూటగట్టుకోవటం ఖాయం.

# రాష్ట్రంలోనే ఢిల్లీ పోలీసులు.. రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా వ్యూహం



హైదరాబాద్, రిజర్వేషన్ల రద్దు అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ కేసులో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు కలిపి ఏడుగురుకి నోటీసులు ఇచ్చారు. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సెక్షన్ 153/153%A/465/469/171G కింద ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మే 1న విచారణకు హాజరుకావాలంటూ సీఆర్పీసీ సెక్షన్ 91 ప్రకారం మే 29న మొదటిసారి సీఎం రేవంత్ సహా నలుగురు తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నిన్నటి విచారణకు హాజరుకాకుండా న్యాయవాది ద్వారా సీఎం రేవంత్ రెడ్డి జవాబు పంపించారు. తాను ఉపయోగించే ట్విటర్ ఖాతాలో అమిత్ షా ఫేక్ వీడియో పోస్టు చేయడంగాని, రీట్వీట్ చేయడంగాని చేయలేదని తన సమాధానంలో స్పష్టం చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పేరిట ఉన్న ట్విటర్ ఖాతాలో ఈ వీడియో పోస్టు చేశారని, అలాంటప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడే బాధ్యుడవుతారని ఢిల్లీ పోలీసులు అంటున్నారు. అందుకే ఆ వీడియో సోర్స్ చెప్పాలని కోరుతూ నోటీసులు పంపినట్టు చెబుతున్నారు. అసలు ఆ వీడియో తొలుత ఎవరు సృష్టించారో తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారందరిని విచారిస్తున్నారు ఢిల్లీ పోలీసులు. ఈ క్రమంలో మరోసారి రేవంత్ సహా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీసులు నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తుంది. అందుకే వారు హైదరాబాద్‌లోనే ఉన్నారని సమాచారం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేయడంతో ఈ వివాదం రాజుకుంది.

ఇదే కేసులో హైదరాబాద్ పోలీసుల దూకుడు

అమిత్ షా ఫేక్ వీడియో కేసులో ఇటు హైదరాబాద్ పోలీసులు సైతం తమకు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టుల పర్వం కొనసాగిస్తున్నారు. బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు సెక్షన్స్ 469, 505 కింద కేసు నమోదు చేశారు.ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఐదుగురిని హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిని గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకుని సీసీఎస్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో మన్నే సతీష్, అస్మా, తస్లీమా, గీత, శివ, వంశీ, విష్ణులు ఉన్నారు.కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ సతీష్ తో పాటు నవీన్, తస్లీమాను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

రేవంత్‌కు అరెస్టుకేనా

రిజర్వేషన్ల రద్దుపై అమిత్ షా ఫేక్ వీడియోతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి అదే వాదనతో విస్తృత ప్రచారం చేస్తుండం పార్లమెంటు ఎన్నికల వేళ బీజేపీకి నష్టదాయకమని భావిస్తున్న బీజేపీ కేంద్ర నాయకత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంది. రేవంత్‌రెడ్డి దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు ఫేక్ వీడియో కేసులో ఆయనను అరెస్టు చేయాలని చూస్తుందన్న ప్రచారం ఊపందుకుంది. సీఎంను అరెస్టు చేయాలని కేంద్రం ప్రయత్నిస్తుందంటూ, అందుకే ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లో ఉన్నారంటూ ఇటు కాంగ్రెస్, అటు మిత్రపక్షం సీపీఐ నేతలు చేసిన ఆరోపణలు ఈ వివాదంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్న ఆసక్తిని రేపింది.

ఢిల్లీ హైకోర్టులో పిల్

మరోవైపు రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరడం మరో ఆసక్తికర పరిణామంగా నిలిచింది.


# రాష్ట్రంలోనే ఢిల్లీ పోలీసులు.. రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా వ్యూహం


న్యూఢిల్లీ, రిజర్వేషన్ల రద్దు అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఇప్పటికే ఈ కేసులో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఆ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు కలిపి ఏడుగురుకి నోటీసులు ఇచ్చారు. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సెక్షన్ 153/153%ూ/465/469/171+% కింద ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మే 1న విచారణకు హాజరుకావాలంటూ సీఆర్పీసీ సెక్షన్ 91 ప్రకారం మే 29న మొదటిసారి సీఎం రేవంత్ సహా నలుగురు తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నిన్నటి విచారణకు హాజరుకాకుండా న్యాయవాది ద్వారా సీఎం రేవంత్ రెడ్డి జవాబు పంపించారు. తాను ఉపయోగించే ట్విటర్ ఖాతాలో అమిత్ షా ఫేక్ వీడియో పోస్టు చేయడంగాని, రీట్వీట్ చేయడంగాని చేయలేదని తన సమాధానంలో స్పష్టం చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పేరిట ఉన్న ట్విటర్ ఖాతాలో ఈ వీడియో పోస్టు చేశారని, అలాంటప్పుడు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడే బాధ్యుడవుతారని ఢిల్లీ పోలీసులు అంటున్నారు. అందుకే ఆ వీడియో సోర్స్ చెప్పాలని కోరుతూ నోటీసులు పంపినట్టు చెబుతున్నారు. అసలు ఆ వీడియో తొలుత ఎవరు సృష్టించారో తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వారందరిని విచారిస్తున్నారు ఢిల్లీ పోలీసులు. ఈ క్రమంలో మరోసారి రేవంత్ సహా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ పోలీసులు నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తుంది. అందుకే వారు హైదరాబాద్‌లోనే ఉన్నారని సమాచారం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేయడంతో ఈ వివాదం రాజుకుంది.

ఇదే కేసులో హైదరాబాద్ పోలీసుల దూకుడు

అమిత్ షా ఫేక్ వీడియో కేసులో ఇటు హైదరాబాద్ పోలీసులు సైతం తమకు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టుల పర్వం కొనసాగిస్తున్నారు. బీజేపీ నేత ప్రేమేందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు సెక్షన్స్ 469, 505 కింద కేసు నమోదు చేశారు.ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఐదుగురిని హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని



విచారిస్తున్నారు. వీరిని గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకుని సీసీఎస్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో మన్నే సతీష్, అస్మా, తస్లీమా, గీత, శివ, వంశీ, విష్ణులు ఉన్నారు.కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ సతీష్ తో పాటు నవీన్, తస్లీమాను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

రేవంత్‌కు అరెస్టుకేనా

రిజర్వేషన్ల రద్దుపై అమిత్ షా ఫేక్ వీడియోతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి అదే వాదనతో విస్తృత ప్రచారం చేస్తుండం పార్లమెంటు ఎన్నికల వేళ బీజేపీకి నష్టదాయకమని భావిస్తున్న బీజేపీ కేంద్ర నాయకత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంది. రేవంత్‌రెడ్డి దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు ఫేక్ వీడియో కేసులో ఆయనను అరెస్టు చేయాలని చూస్తుందన్న ప్రచారం ఊపందుకుంది. సీఎంను అరెస్టు చేయాలని కేంద్రం ప్రయత్నిస్తుందంటూ, అందుకే ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లో ఉన్నారంటూ ఇటు కాంగ్రెస్, అటు మిత్రపక్షం సీపీఐ నేతలు చేసిన ఆరోపణలు ఈ వివాదంలో ఎప్పుడు ఏం జరుగుతుందన్న ఆసక్తిని రేపింది.

ఢిల్లీ హైకోర్టులో పిల్

మరోవైపు రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించారన్న వివాదం నేపథ్యంలో 'డీప్‌ఫేక్' వీడియోలపై ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నందున డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తిని, ప్రసారాన్ని అరికట్టేలా ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని న్యాయవాదుల బృందం ఈ పిల్‌లో కోరడం మరో ఆసక్తికర పరిణామంగా నిలిచింది.

# రేవంత్‌రెడ్డిని అరెస్టు చేస్తే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మేలు



హైదరాబాద్, రిజర్వేషన్ల రద్దు అంశంపై అమిత్ షా ఫేక్ వీడియోల కేసులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పుడు అరెస్ట్ చేస్తే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మేలు చేస్తుందని, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. గురువారం ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికిప్పుడు రేవంత్‌రెడ్డిని అరెస్టు చేస్తే అప్పుడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన జార్ఖండ్, ఢిల్లీ, తెలంగాణ సీఎంలు ముగ్గురు జైల్లో ఉన్నట్లు అవుతుందని నారాయణ పేర్కొన్నారు. ఆ పరిణామాలు ఎన్నికల్లో బీజేపీకే చేటు చేస్తాయన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్న సీఎంలు దొంగలు అయినా వారు మంచివారేనని, ప్రశ్నించే ప్రతిపక్షాల సీఎంలను మాత్రం జైళ్లకు పంపిస్తారని నారాయణ మండిపడ్డారు.రేవంత్ రెడ్డిని కూడా జైలుకి పంపించాలని మోదీ చూస్తున్నారని నారాయణ ఆరోపించారు. నిజానికి దేశ ద్రోహం కింద మొదట అరెస్ట్ చేయాల్సి వస్తె మోదీని, రెండవ వ్యక్తిగా అమిత్ షాలను అరెస్ట్ చేయాలని నారాయణ మండిపడ్డారు. కేసీఆర్ ఎంపీగా గెలిస్తే నామా నాగేశ్వరరావును మంత్రిని చేస్తాడంటున్నాడని, కేసీఆర్‌కే దిక్కు లేదు ఇక నామాను మంత్రిని చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. మోదీ మూడవసారి ప్రధాని అయ్యి, 400 సీట్లు వస్తే భారతదేశం మారిపోయి పూర్తి హిందూ దేశంగా మారుతుందని విమర్శించారు. ఇక దేశంలో ముస్లింలు అనే వారు ఉండరని, మూడవసారి మోదీ పాలన అలా ఉంటుందని ఆరోపించారు. నరేంద్ర మోదీ దేశంలో అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని, మరోసారి వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు, రిజర్వేషన్ల రద్దుకు ప్రయత్నించవచ్చన్నారు. సీపీఐ ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఖమ్మంలో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు.

## నగరంలో భారీగా మద్యం పట్టివేత

హైదరాబాద్,మే2, ఎన్నికల వేళ నగరంలో భారీగా మద్యం పట్టుబడింది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం సరఫరాకు చెక్ పెట్టేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిబంధనలు అతిక్రమించి అక్రమంగా తరలిస్తున్న మద్యం పోలీసులకు చిక్కింది. తాజాగా దాదాపు నాలుగు వేల లీటర్ల మద్యాన్ని ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు.

# ఒక్క కేసీఆర్ మాటలే వినిపించాయా

హైదరాబాద్, కేసీఆర్ ప్రచారంపై ఈసీ రెండు రోజులు బ్యాన్ చేయడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అన్ని పార్టీల నేతల్లోనూ కేసీఆర్ మాటల్ని ఈసీ ఇంత సీరియస్ గా తీసుకుందా అన్న డౌట్ కు వస్తున్నారు. ఎందుకంటే ఆయన మాట్లాడింది ఇప్పుడు కాదు..దాదాపుగా నెల కిందట సిరిసిల్లలో. ఆ సభలో కాంగ్రెస్ పై ఆయన నోటి నుంచి అసువుగా వచ్చే లత్కోరు వంటి పదాల భాష ఉంది. దానిపై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. తర్వాత మర్చిపోయారు. కానీ హఠాత్తుగా కేసీఆర్ ప్రచారంపై రెండు రోజుల బ్యాన్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులు కాంగ్రెస్ నేతల్లోనూ ఆశ్చర్యానికి గురి చేశాయి. ఆయన ప్రచారాన్ని హఠాత్తుగా రెండు రోజులు ఆపాల్సిన అవసరం ఈసీకేమిటని అనుకున్నారు. బీజేపీలోనూ అదే భావన కనిపించింది. ఆయన బస్సు యాత్ర ఆయన చేసుకుంటున్నాడు.. ఇప్పుడు గొంతు నొక్కేశామని పేరు ఒకట అని కంగారు పడుతున్నారు. కేసీఆర్ ప్రచారం చేయడం కన్నా.. ఈ అంశాన్నే ఎక్కువగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారు. నిజానికి కేసీఆర్ ఎప్పుడూ మాట్లాడే మాటలే మాట్లాడారు. కొండా సురేఖకు వెంటనే ఇచ్చినట్లుగా హెచ్చరికలు.. చర్య తీసుకుని ఉంటే సమస్య ఉండేది కాదు. కానీ అందరూ అలాంటి మాటలు మాట్లాడిన తర్వాత ఆయనపై చర్య తీసుకోవడమే వివాదం అవుతోంది. జాతీయ స్థాయిలో మోదీ ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా నేరుగా ముస్లింల ప్రస్తావన తీసుకుని ప్రసంగిస్తున్నారు. ప్రతీ చోట అదే పరిస్థితి.



ఆయనతో పాటు రాహుల్ కు కూడా ఈసీ నోటీసులు జారీ చేసింది. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్య నేతల్లో ఒక్క కేసీఆర్ పై మాత్రమే రెండురోజుల బ్యాన్ వేశారు. అందరిపై చర్యలు ఒకేలా ఉంటే అందరూ పద్ధతిగా ఉంటారు.ఇలా కాకుండా సెలక్టివ్ గా ఈసీ నిబంధనలు అమలు చేస్తే.. విమర్శలే వస్తాయి. ఇప్పుడు అదే జరుగుతోంది.

# రాజధాని లేకుండా పదేళ్లు పాలన



విజయవాడ, మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. గత ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. ఎన్నికల ప్రచారంలో జగన్‌కు ఇది పెద్ద మైనస్ కాబోతున్నది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. ఇప్పుడు తెలుగుదేశం కూటమికి ఇది కలసి వచ్చే అవకాశంగా ఉంది. రాజధాని ప్రాంతాలతో పాటు, ఎపిలోనూ ఇప్పుడు రాజధానిపై చర్చ సాగుతోంది. ఈ అంశం ఎన్నికల్లో ప్రధాన చర్చగా మారింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో విచిత్ర పరిస్థితి నెలకొంది. పాలనాకేంద్రం అన్నది లేకుండా పోయింది. ఇక ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేదు. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. రాజధాని అంటూ ఒకటి లేకుండా చేసి..అభివృద్ది వికేంద్రీకరణ అంటూ సిఎ వైఎస్ జగన్ ప్రతిపాదనను మంత్రులు, అధికారులు తానా అంటే తందానాలాగా ప్రచారం చేపట్టారు. విశాఖ రాజధాని అన్న సిఎం జగన్ దానిని కూడా సాకారం చేయలేకపోయారు. రాజధాని, పాలనాకేంద్రాలపై ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలతో ఏం జరుగుతుందో ప్రజలకు తెలియ్యకుండా పోయింది. లేదు. ఓ వ్యూహం ప్రకారం ప్రజలకు, పాలకులకు మధ్య సంబధాలు లేకుండా చేశారు. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో తెలుసుకునే పరిస్థితి లేకుండా చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించే పరిస్థితి లేదు. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండరన్న ఆరోపణలుఉన్నాయి. అభివృద్ది వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో నేతలు లేరు. వారు చెప్పిందే వేదంలాగా..తాము పట్టిన కుందేటికి మూడు రాజధానులు అన్న చందంగా పాలన సాగించారు. అందుకే అక్కడ ఆందోళనలు కొనసాగాయి. అయినా ప్రభుత్వం చలించలేదు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి పాలనా వ్యవహారాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేసారు. జగన్ ఏం చేస్తున్నారో ఎవరికీ తెలియదు. నిరంకుశ పాలన సాగుతున్నా ప్రశ్నించేవారు లేకుండా పోయారు. అలాగే ప్రశ్నించే వారిని ద్రోహులుగా చిత్రీకరించారు. ఇక అమరావతికి సంబంధించి ...రాజధానిగా అమరావతినే కొనసాగించాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నాలుగేళ్లుగా సాగిస్తున్న ఉద్యమం లో పోలీసుల కేసులు పెరిగాయి. పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడ ఫలించింది. నిరసనకారులపై అనేక కేసులు నమోదయ్యాయి. వీరిలో చాలామందిని వివిధ జైళ్లకు తరలించారు. కొందరు బెయిలుపై విడుదలయ్యారు. వారంతా టిడిపి సానుభూతిపరులన్న ముద్రలు వేసి జగన్ ప్రభుత్వం చోద్యం చూస్తోంది. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించినందు వల్లనే కేసులు పెట్టామని పోలీసులు తప్పించు కుంటున్నాం ం.అమరావతిలో నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో వాటిని నియంత్రి ంచేందుకు పోలీసులు పలు రకాలుగా ఆంక్షలు విధించారు. సెక్షన్ 144, సెక్షన్ 30 కూడా అమల్లో కి తీసుకొచ్చారు. ఈ కారణంగా అనేకమంది రైతులు ఉల్లంఘనల కేసులను ఎదుర్కొంటున్నారు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. వారిలో అత్యధికులు మందడం, తుళ్లూరు గ్రామాలవారే కావడం గమనార్హం. భూములు ఇచ్చిన పాపానికి వారు కేసులతో సతమతమయ్యారు. ఇప్పుడు ఎన్నికల్లో అమరావతి కూడా ప్రధాన పాత్ర పోషించబోతోంది. అమరావతి కోసం భూములు ఇవ్వాలని అడిగినప్పుడు చాలా సందేహించిన రైతులు చివరకు బలవంతంగా అయినా.. రాజధాని కావాలన్న సంకల్పంతో ...ఎపికి మేలు జరుగుతుందని భావించి ముందుకొచ్చారు. అయినా, ఇప్పుడు మళ్లీ ఈ భూములు ఏంచేస్తారో స్పష్టత లేకుండా రాజధాని అంవాన్ని మూలన పడేశారు. ఐదేళ్ల కాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది తేలనుంది. ఎన్నికల్లో టిడిపి కూటమి అమరావతిని కూడా ప్రధాన అజెండాగా మార్చుకుంది.

# తొలి ఎన్నికల్లో ఒక్కో ఓటుకు 60 పైసలు

న్యూఢిల్లీ,ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ భారీ వ్యయంతో కూడుకున్న వ్యవహారం. ఇంత విస్తారమైన జనాభాకు ఓటింగ్‌కు ప్రణాళిక అవసరం. సుమారు 97 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఈ ప్రక్రియలో అటు మానవవనరులతో పాటు ఇటు ఆర్థిక వనరులూ అవసరం. కొన్నేళ్లుగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణ ఖర్చులు క్రమంగా పెరుగుతున్నాయి.1952లో ఎన్నికల కమిషన్ ఒక్కో ఓటరుకు 60 పైసల చేసింది. ఇది అభ్యర్థులు సొంతంగా చేసిన ఖర్చు కాదు. ఐ.సి. చేసిన ఖర్చు. తర్వాత రెండు ఎన్నికల్లో ఆ ఖర్చును 30 పైసలకు తగ్గించింది. ఆ తదుపరి ఖర్చు 40 పైసలకు పెరిగింది. 1980లో ఇ.సి. ఖర్చు ఒక్కో ఓటరుకు రూ. 1కి పెరిగింది. 2004లో రూ. 17 కు చేరింది. 2009లో రూ. 13కు తగ్గిన 2014లో ఒకేసారి మూడింతలు పెరిగి రూ. 41.6 అయింది. ప్రస్తుతం సుమారు 60 రూపాయలతోందని ఒక అంచనా. 1951–52 మొదటి సార్వత్రిక ఎన్నికల సమయంలో పోలింగ్ వ్యయం రూ. 10.5 కోట్లయింది. 2014లో ఖర్చు రూ. 3,870 కోట్లు. తొలి ఎన్నికలకు ఇప్పటికీ ఓటర్ల సంఖ్య పెరుగుదల, అందుకనుగుణంగా నిర్వహణ ఏర్పాట్లకు ఖర్చు పెరుగుతూ వస్తోంది.

ఈవిఎంల ఖర్చు అధికం..

అధికారులు, సాయుద బలగల మోహరింపు, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవిఎం), ఇంకు, అవగాహన కార్యక్రమాలు, సోషల్ మీడియా ప్రచారం వంటి వాటిపై ఎన్నికల కమీషన్ ఖర్చు చేస్తుంది. వీటన్నింటిలో ఈవీఎంలకు ఎక్కువ ఖర్చు పెడుతోంది. ఇండియన్ ఎక్స్ రిపోర్ట్ ప్రకారం ఈవిఎంల వినియోగంపై ఖర్చు పెరుగుతోందని. 2019 బడ్జెట్‌లో కేంద్రం ఈవిఎంలపై రూ. 25 కోట్లు కేటాయించింది. 2023 తాజా బడ్జెట్‌లో ఈవిఎంల కోసం రూ. 1891 కోట్లు కేటాయించింది. కిందటి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రూ. 611 కోట్ల గ్రాంట్‌ల కోసం అదనపు డిమాండ్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.

ఖర్చు ఎవరు భరిస్తారు..!

1979– హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం లోక్‌సభ ఎన్నికల ఖర్చును కేంద్రమే భరిస్తుంది. రాష్ట్ర అసెంబ్లీ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి జరిగే రాష్ట్రాల్లో ఎన్నికల ఖర్చును కేంద్రం రాష్ట్రాలు సమానంగా పంచుకుంటాయి. ఏడు దశల్లో జరిగే




ఈ సార్వత్రిక ఎన్నికల వ్యయం గత లోక్‌సభ ఎన్నికల కంటే భారీగా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల ప్రకటన జారీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు 82 రోజుల పాటు ప్రక్రియ కొనసాగనుంది.

ఈసి బడ్జెట్ కేటాయింపు..

ఎలక్షన్ ప్రక్రియలో అధికారుల శిక్షణ తరగతులకు రోజుకు రూ. 350, పోలింగ్ సిబ్బందికి రోజుకు రూ. 250 చొప్పున చెల్లిస్తున్నట్లు తాజా ప్రచురణ. తొలి ఎన్నికల్లో 1,874 మంది అభ్యర్థులు 53 పార్టీల నుంచి పోటీలో ఉండగా 1,96,000 మంది పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. అదే 2019లో 8,054 అభ్యర్థులు, 673 పార్టల నుంచి పోటీచేయగా పదిలక్షల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్‌ల పెరుగుదల, అభ్యర్థులు, ఓటర్లు, ఈసీ సిబ్బంది పెరుగుదల ప్రస్తుత బడ్జెట్‌లో పెంపునకు దారి తీస్తోంది.

## వందశాతం మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి

గుంటూరు,తమ నేత చంద్రబాబును మళ్లీ తెచ్చుకోవాలన్న ఉద్దేశంతోనే ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని, టిడిపిని నమ్మి కేసులకు సైతం జడవకుండా పోరాడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు అన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు బ్రహ్మాండమైన స్వీప్‌తో గెలుస్తారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఐదేళ్ల పాటు చంద్రబాబు అద్భుత పాలన సాగించారని అన్నారు. అమరావతి నిర్మించకుండా జగన్ నమ్మక ద్రోహం చేశాడని విమర్శించారు. అయినా మొక్కవోని విశ్వాసంతో చంద్రబాబు ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపారని, అయితే జగన్ పాలనలో ఎపి వెనక్కి

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com